దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747


# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176
epaper : https://varthaprabha.com
సమగ్ర వార్తా దినపత్రిక
Circulated Telangana & Andhra Pradesh States


Y. Sreedevi
Proprietor
9397317951
Cell: 9515348320
GST : 36AHXPY3131E1ZX
NANDINI MEMENTOS
Corporate Gifting & Printing Services
Specialists in Medals*Gift Items*Shalls
E.mail- nandinimementos2@gmail.com
Chikkadpally, Hyderabad 500 020.

సంపుటి : 23 | సంచిక : 233 | ది. 21-11-2024 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-

# సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం

## శాసన సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

- నాకు అధికారం, సీఎం కుర్చీ కొత్తకాదు... ప్రజలు నమ్మకంతో గెలిపించారు
- వాట్సాప్ ద్వారా త్వరలో 150 సేవలు అందుబాటులోకి
- వాట్సాప్ లో మెసేజ్ పెట్టగానే రైతుల నుండి ధాన్యం కొనుగోలు
- రేషన్ కార్డు, ఆధార్ కార్డు ఉంటే చాలు దీపం-2 పథకానికి అర్హులే
- శాంతి భద్రతల విషయంలో కఠినంగా ఉంటాం
- క్షేత్రస్థాయిలో త్వరలోనే ప్రజలతో ముఖాముఖి
- గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన వ్యవస్థలను కూటమి ప్రభుత్వంలో గాడినపెడుతున్నాం



**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం. పేదల ఆదాయం పెరగాలి..ఖర్చులు తగ్గాలి. ప్రజల జీవన ప్రమాణాల పెరుగుదలే ధ్యేయంగా పని చేస్తాం. సూపర్-6, మేనిఫెస్టో హామీలను అమలు చేస్తూ ముందుకెళ్తున్నాం. సంక్షేమం ప్రారంభమైంది టీడీపీ ఆవిర్భావంతోనే. ప్రతి మనిషికి కూడు, గుడ్డ, నీడ ఉండాలనేది ఎన్టీఆర్ ఇచ్చిన నినాదం. ఎన్టీఆర్ రూ.2 లకే కిలో బియ్యం ప్రవేశపెట్టారు...అది ఇప్పుడు దేశం మొత్తం అమలైంది. పేదలకు పింఛను రూ.30లతో ప్రారంభించారు. రైతులను ఆదుకునేందుకు రూ.50 లకే హార్స్ పవర్ విద్యుత్ అందించాం. పేదలు ఉండాల్సింది గుడిసెల్లో కాదు...పక్కా ఇళ్లని ఆలోచించి ఇళ్లు కట్టించారు. సగం ధరకే జనతా వస్త్రాల పంపిణీ చేశారు' అని సీఎం చంద్రబాబు అన్నారు. 162 రోజుల కూటమి పాలనపై సీఎం చంద్రబాబు శాసనసభలో ప్రసంగించారు.

**అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపారు..** ఏపీకి సుదీర్ఘ రాజకీయ చరిత్ర ఉంది. ఎన్నికలు, ప్రజాతీర్పు కొత్తకాదు. కానీ మొన్నటి ఎన్నికల్లో ప్రజల్లో వచ్చిన చైతన్యం తిరుగుబాటుగా చెప్పాలి. ఎన్టీఆర్ టీడీపీని స్థాపించినప్పుడు ఎంతటి సునామీ సృష్టించిందో మొన్నటి ఎన్నికలు కూడా అంతే ప్రభంజనం సృష్టించాయి. ప్రజలు నమ్మకంతో, బాధ్యతతో రాష్ట్రాన్ని కాపాడుకోవాలనే గట్టి సంకల్పంతో తీర్పునిచ్చారు. ప్రజల నమ్మకాన్ని మనం నిలబెట్టుకోవాలి...వారి అంచనాలు అందుకునేలా పని చేయాల్సి బాధ్యత ఉంది. ఏపీ చరిత్రలో ఏ నేతకు దక్కని గౌరవం నాకు దక్కింది. సమైక్య రాష్ట్రంలో 9 ఏళ్లు సీఎంగా, 10 ఏళ్లు ప్రతిపక్ష నేతగా, నవ్యాంధ్రలో ఐదేళ్లు ప్రతిపక్ష నేతగా, రెండో సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాను. ప్రజలు కోసం, వారి బిడ్డల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న నన్ను 4 దశాబ్దాలుగా ఆదరించారు. 1978లో ఎమ్మెల్యే అయ్యాను. అప్పటి నుండే ప్రజల కోసం పని చేయడం, అనునిత్యం అధ్యయనంతో నిత్య విద్యార్థిగా నేర్చుకుని ప్రజలకు న్యాయం చేయాలని ముందుకొచ్చాం. 46 ఏళ్లుగా ఎన్నో పదవులు, కష్టాలు చూశాను...అవమాన పడ్డాను. 24 క్లేమోర్స్ తో దాడి చేస్తే వెంకటేశ్వరస్వామి పునర్జన్మనిచ్చారు. ఇదే సభలో నాపై దారుణంగా మాట్లాడి, మా కుటుంబ సభ్యులను అవమాన పరిచినప్పుడు బాధ, ఆవేదన కలిగాయి. అక్రమంగా కేసులు నమోదు చేసి జైలుకు పంపారు. నేను ఏ తప్పు చేయలేదు...చేయను. అనుక్షణం ప్రజల కోసమే పని చేస్తా. ఇబ్బందులు పెట్టినప్పుడు మరింత మనోధైర్యం పెంచుకుని ఏం చేస్తే ప్రజల రుణం తీర్చుకుంటానో ఆలోచిస్తా. 53 రోజులు నన్ను జైల్లో పెడితే 80 దేశాల్లో తెలుగువారు నా కోసం పోరాటాలు చేయడం జీవితంలో మరచిపోలేను.

**నాకు అధికారం...సీఎం పదవి కొత్తకాదు..** 'నాలుగోసారి మళ్లీ సీఎం అయ్యాను. అవినీతి, కులం, మతం, వర్గం, డబ్బులతో ప్రభావితమయ్యే ఈ రోజుల్లో నాపై నమ్మకం పెట్టుకుని ప్రజలు గెలిపించారు. అధికారం నాకు కొత్త కాదు...సీఎం కుర్చీ కొత్తకాదు. దేశ రాజకీయాలు నాకు కొత్తకాదు. గత ఐదేళ్ల విధ్వంస పాలనతో ఎప్పుడూ లేని పరిస్థితులు చూస్తున్నాను. కానీ మనకంటే ప్రజలు ఎక్కువ ఆలోచించి తీర్పునిచ్చారు. విధ్వంసమైన వ్యవస్థ, గాడి తప్పిన యంత్రాంగం, గత ప్రభుత్వ అప్పులు, తప్పులు, పాపాలు, నేరాలు మా ప్రభుత్వానికి సవాల్ గా మారాయి. సీఎంగా బాధ్యతలు చేపట్టిన సమయంలో రాష్ట్రాన్ని బాగు చేయగలనన్న నమ్మకం మీకుందా అని అడిగారు. నేను భయపడను...ప్రజల కోసం పని చేస్తానని చెప్పా. ఇటువంటి కీలక సమయంలో 21 మంది ఎన్డీయే ఎంపీలు రాష్ట్రంలో గెలిచారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రాన్ని కాపాడేందుకు మన ఎంపీల సంఖ్య ఉపయోగపడింది. రాష్ట్రం కోసం ఇటుకాఇటుకా పేర్చుతున్నాం. రాత్రికిరాత్రే అద్భుతాలు జరగవు.

**సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ఎన్డీయే విధానం..** కూటమి పాలన ప్రారంభమై 162 రోజులు అయింది. గాడి తప్పిన వ్యవస్థలను గాడిన పెట్టాం. అప్పులు లేవని బయట ఇష్టానుసారంగా ప్రచారం చేశారు...సాక్ష్యాలతో రూ.10 లక్షల కోట్ల అప్పులున్నాయని చూపించాం. సంతృప్తి, సంతోషం, భద్రత కల్పించే విధానాలు తీసుకొచ్చాం. 2014లో రూ.16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో పాలన ప్రారంభించినా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఎస్సీ, ఎస్టీలకు 27 సంక్షేమ పథకాలు, ముస్లింలకు 10 పథకాలతో పాటు బీసీలకు ఆదరణ వంటి పథకాలతో ముందుకెళ్లాం. 127 సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టాం. ఎన్టీఆర్ బేబీ కిట్, తల్లీబిడ్డ ఎక్స్ ప్రెస్ తో పాటు, మహాప్రస్థానం అంబులెన్సులను ప్రవేశపెట్టాం. గెలిచిన వెంటనే పింఛను రూ.4 వేలకు పెంచాం. 64 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నాం. దివ్యాంగులకు రూ.6 వేలు, అనారోగ్యంతో బాధపడేవారికి రూ.10 వేలు, రూ.15 వేలు అందిస్తున్నాం. సంపన్న రాష్ట్రాలు కూడా ఇంతలా పెన్షన్లు ఇవ్వడం లేదు. పేదల కోసం ఇప్పటికే 198 చోట్ల అన్న క్యాంటీన్లు ప్రారంభించాం. పేదలకు, ఆకలేసేవారికి కనీసం తిండిపెట్టడం మన బాధ్యత. ఇప్పటికి 1.18 కోట్ల మంది అన్నక్యాంటీన్లలో భోజనం చేశారు.

# జనరిక్ మందుల పట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది

- పేదల ఆరోగ్యం పట్ల గత ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు
- రాష్ట్రంలో 215 ప్రధానమంత్రి భారతీయ జఔషధి కేంద్రాలు మాత్రమే ఉన్నాయి
- ప్రతి మండల కేంద్రంలో జనౌషధి కేంద్రాల్ని ప్రారంభించాలని సిఎం చంద్రబాబు నిర్ణయించారు
- శాసన సభలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి



**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి భారతీయ జనౌషధి కేంద్రాలు దేశవ్యాప్తంగా 13,822 ఉండగా, ఆంధ్రప్రదేశ్ లో 215 మాత్రమే ఉన్నాయని, ఇది పూర్తిగా గత ప్రభుత్వ నిర్లక్ష్యమేనని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. జనరిక్ మందులపై గత ప్రభుత్వం దృష్టి సారించలేదని, ప్రజల ఆరోగ్యం పట్ల వారికి చిత్తశుద్ధి లేదని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జనరిక్ మందులపై బుధవారం శాసనసభలో సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సత్యకుమార్ సమాధానం చెప్పారు. పేదల ఆరోగ్య సంరక్షణకు సంబంధించి చాలా ముఖ్యమైన ప్రశ్న లేవనెత్తినందుకు మంత్రి ఈ సందర్భంగా వారిని అభినందించారు. రాష్ట్రంలో ప్రత్యేకంగా 325 జనరిక్ మందుల దుకాణాలుండగా ఇందులో ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాలు 215, అన్న సంజీవని మొదలైనవి 73, ఎన్‌జిఓలు మరియు ఇతర సంస్థలకు నడుపుతున్నవి 37 ఉన్నాయన్నారు. ప్రస్తుతం 34,761 చిల్లర మందుల దుకాణాల్లో బ్రాండెడ్ మందులతో పాటు జనరిక్ మందుల్ని కూడా విక్రయిస్తున్నారన్నారు. జనరిక్ మందుల గురించి ప్రజల్లో అవగాహన తక్కువగా ఉన్న మాట వాస్తవమేనని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో డాక్టర్లు కూడా జనరిక్ మందుల్ని రాయడంలేదని మంత్రి వివరించారు. అన్ని మండల కేంద్రాల్లో ప్రధానమంత్రి జనౌషధి కేంద్రాల్ని ప్రారంభించేలా యువతను ప్రోత్సహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల నిర్ణయం తీసున్నారన్నారని మంత్రి సభకు తెలిపారు. తద్వారా యువతకు ఉపాధి కల్పించాలన్నది ప్రభుత్వం భావిస్తోందన్నారు. అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో వినియోగం కోసం 560 రకాల అనుమతి పొందిన అత్యవసర మందుల జాబితా ప్రకారం జనరిక్ మందుల్ని సేకరించి, సరఫరా చేస్తున్నామన్నారు. జనరిక్ మందుల దుకాణాల లైసెన్స్ లకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ 15 రోజుల్లో లైసెన్సులు మంజూరు చేయడం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ జనరిక్ మందుల్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సమర్థవంతమైన చర్యల్ని వైద్య ఆరోగ్య శాఖ తీసుకుంటోందన్నారు. జనరిక్ మందుల నాణ్యత గురించి ప్రజల్లో అవగాహన కల్పించడానికి పెద్ద ఎత్తున ప్రచార(ఐఇసి-ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామన్నారు, జనౌషధి దుకాణాల్ని ప్రారంభించేందుకు గాను నిరుద్యోగ ఫార్మాసిస్టుల్ని ప్రోత్సహించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలిచ్చామని మంత్రి పేర్కొన్నారు. అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల్ని మాత్రమే రాస్తారని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బ్రాండెడ్ మందుల్ని కొనుగోలు చేయాలన్న ఆదేశాలిచ్చామని మంత్రి సత్యకుమార్ యాదవ్ సభకు వివరించారు. 17 టీచింగ్ ఆసుపత్రులతో పాటు జిల్లా ఆసుపత్రులు, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో కూడా జనరిక్ మందుల దుకాణాల్ని ప్రారంభిస్తున్నామన్నారు. జనరిక్ మందుల విషయంలో ప్రజల్లో అపోహలున్నమాట వాస్తవమేనని, బ్రాండెడ్, జనరిక్ మందుల మధ్య తేడా ఎక్కువ ఉందనే అపోహ కూడా ఉందన్నారు. అయితే బ్రాండెడ్, జనరిక్ మందుల మధ్య ఎటువంటి తేడా లేదన్న విషయం ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# టిడ్కో ఇళ్లకు రంగులు మార్చడం కోసం గత ప్రభుత్వం 300 కోట్లు వృధా చేసింది

- బ్యాంకు లోన్ లు తీసుకున్న వారికీ టిడ్కో ఇళ్లు కేటాయించలేదు.
- శాసనమండలిలో టిడ్కో ఇళ్లపై సమాధానం ఇచ్చిన మంత్రి పొంగూరు నారాయణ



**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** టీడీపీపై కక్షతో గత ప్రభుత్వం టిడ్కో లబ్దిదారులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు మంత్రి పొంగూరు నారాయణ..టిడ్కో ఇళ్ల లబ్దిదారుల సమస్యలు త్వరలోనే పరిష్కరించేలా ముందుకెళు త్నామన్నారు...గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల పై తీసుకున్న రుణాలకు సంబంధించి శాసనమండలిలో టీడీపీ ఎమ్మెల్సీలు తిరుమల నాయుడు,దువ్వారపు రామారావు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు..గత ప్రభుత్వం వివిధ రూపాల్లో 5546.48 కోట్లు రుణం తీసుకుందన్నారు మంత్రి.వివిధ సంస్థల ద్వారా 3175.61 కోట్లు,లబ్దిదారుల పేరు మీద 2184.86 కోట్లు,పట్టణ ప్రణాళికా విభాగం లోని ఎల్ ఆర్ ఎస్ నిధులు 195.81 కోట్లు రుణంగా తీసుకుందన్నారు.. 2014 లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు లక్షల 1480 ఇళ్లకు కేంద్రం నుంచి అనుమతి తీసుకుని 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు కూడా ఇచ్చాం..వీటిలో 3,13,832 ఇళ్లు టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే గ్రౌండ్ అయ్యాయి.గత ప్రభుత్వం కక్షపూరిత ధోరణితో మొత్తం 5 లక్షల ఇళ్లలో 2లక్షల 38 వేల 360 ఇళ్లను రద్దు చేసి కేవలం 2 లక్షల 61 వేల 660 ఇళ్లు మాత్రమే టేకప్ చేసింది. సీఎం చంద్రబాబు పేదవారికి సైతం గేటెడ్ కమ్యూనిటీ తరహా ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించడంతో దేశంలోనే ఎక్కడా లేనివిధంగా హైక్వాలిటీతో హైటెక్నాలజీ గత షీర్ వాల్ టెక్నాలజీతో ఇళ్ల నిర్మాణం చేపట్టాం.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పేదల కోసం నిర్మించే ఇళ్లకు టేక్ వుడ్ తో ప్రధాన ద్వారం ఏర్పాటు చేసాం.కిచెన్ లో స్టెయిన్ లెస్ స్టీల్ సింక్,అటకలు,కప్ బోర్డులు,ఏ గ్రేడ్ వర్టిఫైడ్ టైల్స్ తో ఫ్లోరింగ్,స్టీల్ విండోస్,కమ్యూని టీ హాల్,లిఫ్ట్,అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్ తో పాటు ఇళ్ల మధ్య పెద్ద పెద్ద రోడ్లు ఉండేలా నిర్మాణం చేపట్టాం...అయితే రోడ్లను కూడా చాలా చిన్నవిగా మార్చేసింది ప్రభుత్వం... చేయగా గత ప్రభుత్వం చిన్న చిన్న రోడ్లు ఏర్పాటు చేసింది.గత ప్రభుత్వం చేసిన పనులతో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు.అంతేకాకుండా రెండు రకాల ఇళ్లకు లబ్దిదారులు చెల్లించే డబ్బును తగ్గిస్తున్నామని చెప్పడంతో వారికి ఇవ్వాల్సిన పెండింగ్ బకాయిలు కూడా ఇవ్వకుండా మోసం చేయడంతో ఇప్పటికీ మున్సిపల్ కార్యాలయాల చుట్టూ లబ్దిదారులు తిరుగుతున్నారని మంత్రి చెప్పారు.మొత్తం 2లక్షల61వేల590 మందికి 349కోట్లు తిరిగి ఇవ్వాల్సి ఉంది.మరో 77,606 మంది 2275.24 కోట్లు బ్యాంకుల నుంచి లోన్ లు తీసుకున్నప్పటికీ వారిలో 40వేల571 మందికి ఇళ్లు ఇవ్వలేదు..ఇప్పుడు బ్యాంకులు వచ్చి ఈఎంఐ చెల్లించాలని అడుగుతుండటంలో లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు..ఇలా గత ప్రభుత్వం చెప్పిన దాంట్లో ఒక్క శాతం కూడా చేయకుండా లబ్దిదారులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టింది...టీడీపీ ప్రభుత్వంలో ఎంపిక చేసిన మూడు లక్షల 80వేల మంది లబ్దిదారులలో చాలామందిని తొలగించింది...ఇలా తొలగించిన లబ్దిదారులకు వారు చెల్లించిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వకపోవడంతో ఇప్పటికీ ఆఫీసుల చుట్టూ లబ్దిదారులు తిరుగుతున్న పరిస్థితి ఉందన్నారు.

# ప్రైవేటు ఇంటర్, డిగ్రీ కళాశాల సమస్యల పట్ల సానుకూలంగా ఉన్నాం

- కళాశాలల యజమానుల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,నవంబర్ 20 (వార్తాప్రభ) :** ప్రైవేటు డిగ్రీ, ఇంటర్ కళాశాలలకు సంబంధించిన వివిధ సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి అవగాహన ఉంది సానుకూలంగా స్పందిస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డి, ప్రైవేటు కళాశాలల యజమానుల సంఘం సభ్యులతో డిప్యూటీ సీఎం సమావేశం అయ్యారు. కళాశాలల సమస్యలు దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.

# వైఎస్ఆర్సీపీ బురద రాజకీయం

- హోంమంత్రి వంగలపూడి అనిత



**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** విజయవాడలో ఇటీవల వచ్చిన ఆకస్మిక వరదల సమయంలోనూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బురద రాజకీయం చేసిందని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అసలు వైసీపీ నిర్వాకంవల్లే విజయవాడకు వరద విపత్తు వచ్చిందని ఆమె పేర్కొన్నారు. బుధవారం జరిగిన శాసనమండలిలో మండలి సభ్యులు విజయవాడ, బుడమేరు వరదలపై అడిగిన ప్రశ్నలకు హోంమంత్రి సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..20 నిమిషాలు కూడా వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించని వాళ్లు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించడమా? అంటూ హోంమంత్రి సూటిగా ప్రశ్నించారు. గతంలో ఎప్పుడూలేనంతగా విజయవాడలో వర్షపాతం 36 సెంటీమీటర్లు నమోదవడం, అంటే గతంలో లేనివిధంగా 800 రెట్లు పెరిగిందన్నారు. విజయవాడ పరిసర ప్రాంతాల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైందని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి 294 సహాయ శిబిరాలు, 1715 వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వరద బాధితులకు యుద్ధప్రాతిపదికన సహాయ కచర్యలు చేపట్టిందని ఆమె స్పష్టం చేశారు. పది రోజులకు కోటి పదిహే ను లక్షల మందికి ఆహార ప్యాకెట్లతో సహా అగ్గిపెట్టెలు, కొవ్వొత్తులు, వాటర్ బాటిళ్ల వంటి అన్ని వస్తువులు బాధిత కుటుం బాలకు పంపిణీ చేశామన్నారు. ఆకస్మిక వరదలతో ప్రజలు బయటకు రాలేని పరిస్థితిని గమనించి డ్రోన్లు, హెలికాప్టర్ల ద్వారా ఆహారం అందించడం వంటి సహాయక కార్యక్రమాలతో యుద్ధప్రాతిపదికన ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.ఈ వరదల కారణంగా 24వేల హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 12 వేల హెక్టార్ల మేర ఉద్యానపంటలు, 90వేల పశు సంపద,672 మత్స్య పరిశ్రమకు సంబంధించిన యూనిట్లకు నష్టం వాటిల్లిందన్నారు. 98,662 గృహాలు వరద ధాటికి దెబ్బతిన్నాయన్నారు. 665 కి.మీ ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ కు సంబంధించిన రోడ్లు కూడా ధ్వంసమైనట్లు పేర్కొన్నారు. ఈ విపత్తు వల్ల 43 మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. బాధిత కుటుంబాలకు రూ.2 కోట్ల పైన ఆర్థిక సాయమందించి ప్రభుత్వం ఆదుకున్నట్లు వెల్లడించారు. గృహనిర్మాణాలకు సుమారు రూ.204 కోట్లు ఇచ్చామన్నారు.

# చంద్రబాబుతోనే బీసీల అభ్యున్నతి

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** సీఎం చంద్రబాబుతోనే వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి సాధ్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను బుధవారం నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మర్యాదపూర్వకంగా కలిశారు. కార్పొరేషన్ చైర్మన్ గా నియమించినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ తో పాటు బీసీ సంక్షేమశాఖ మంత్రి సవితకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, పార్టీ అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లతానని తెలిపారు. నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన రుద్రకోటి సదాశివం ను మంత్రి సవిత అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత అయిదేళ్ల కాలంలో అప్పటి ప్రభుత్వం నుంచి సహకారం లేకపోవడంతో, బీసీలు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారన్నారు. నా ఎస్సీలు...నా ఎస్టీలు...నా బీసీలు...అంటూ జగన్ అన్ని వర్గాల వారిని పట్టించుకోవడం మానేశారన్నారు. బీసీ కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కార్పొరేషన్ నిధులను దారిపట్టించి, బీసీలకు స్వయం ఉపాధికి సబ్సిడీ రుణాలు అందించలేదన్నారు. కుల వృత్తుల వారికి పనిముట్లు అందజేసే ఆదరణ వంటి పథకాన్ని నిలిపేశారన్నారు. వాటితో పాటు 2014-19లో నాటి చంద్రబాబు ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి అమలు చేసిన పథకాలన్నింటినీ జగన్ రద్దు చేశారన్నారు. మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, బీసీలకు పూర్వవైభవం వచ్చిందన్నారు. ప్రస్తుత బడ్జెట్ లో బీసీల సంక్షేమానికి సీఎం చంద్రబాబునాయుడు రూ.39 వేల కోట్లు కేటాయించారన్నారు. కార్పొరేషన్ ద్వారా నాయీబ్రాహ్మణుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందజేసే పథకాలను అర్హులకు అందేలా కృషిచేయాలని నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోట సదాశింకు మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి సవితను నాయీ బ్రాహ్మణ సంఘ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాలంటీర్లను మోసం చేసింది జగనే లేని బిడ్డకు పేరు ఎలా పెడతారు?

- మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**అమరావతి,నవంబర్ 20 (వార్తాప్రభ) :** వాలంటీర్లను రెన్యూవల్ చేయకుండా మోసం చేసింది జగనే.. ప్రస్తుతం రాష్ట్రంలో వాలంటీర్లు ఎవరూ పనిచేయట్లేదని, 2023 ఆగస్టు నుంచి వాలంటీర్ల వ్యవస్థ ఉనికిలో లేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వార్డు,గ్రామ సచివాలయాలు వాలంటీర్ల శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. బుదవారం నాడు శాసన మండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... వాలంటీర్ వ్యవస్థ అనేది ఉంటే కొనసాగించే వాళ్ళం, లేని వ్యవస్థను ఎలా కొనసాగిస్తాం. పిల్లాడికి పేరు పెట్ట లేదు అంటే.. లేని పిల్లాడికి పేరు ఎలా పెట్టాలి .

# వైకాపా హయాంలో ఒక్కసారీ ఫిల్టర్ బెడ్లు మార్చలేదు..

- ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆవేదన
- గుడివాడ నియోజకవర్గంలో రూ. 3.30 కోట్లతో.. మార్పించినట్లు వెల్లడి



**గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో గ్రామాల్లో ఒక్కసారి కూడా ఫిల్టర్ బెడ్లు మార్చలేకపోయిందని డిప్యూటీ సీఎం, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి పవన్ కల్యాణ్ విమర్శించారు. గ్రామానికి రూ. 4 లక్షలు ఖర్చు చేసినా ప్రజలకు రక్షిత నీరు అందించే అవకాశం ఉండేదని ఆయన అన్నారు. ఇటీవల గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తన నియోజకవర్గంలో రంగు మారిన నీరు సరఫరా అవుతోందని పల్లె పండగ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. గ్రామీణ తాగునీటి సరఫరా ఇంజినీరింగ్ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి రూ.3.30 కోట్లతో పాడైపోయిన ఫిల్టర్ బెడ్లను మార్పించారు. పవన్ కల్యాణ్ మంగళవారం సమావేశమైన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ కృష్ణతేజ, ఇతర అధికారులు గుడివాడ నియోజకవర్గంలో ఫిల్టర్ బెడ్లు మార్చక ముందు, మార్చిన తరువాత పరిస్థితులను వివరించారు. దీన్నో మోడల్ గా తీసుకుని మిగతా ప్రాంతాల్లోనూ అమలు చేయాలని మంత్రి ఆదేశించారు.

# కృష్ణా మిల్క్ యూనియన్ పాల సేకరణ ధర పెంపు పట్ల సంఘ అధ్యక్షుల హర్షం



**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కృష్ణ మిల్క్ యూనియన్ పాడి రైతులకు పాల సేకరణ ధర పెంపు పట్ల మండల పరిధిలోని వివిధ సంఘ అధ్యక్షులుహర్షం వ్యక్తంచేశారు.. రైతు పక్షపాతిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్ మరోసారి పాడి రైతులకు మరింత తోడ్పాటునుఅందించాలనే కృతనిశ్చయంతో సమితిపాలసేకరణ ధరను లీటరుకు 10 శాతం వెన్న గల పాలకు కేజీ ప్యాట్ కు రూ.20శాతం రేటును పెంచి కేజీ ప్యాట్ కు రూ 820 గా ఆవు పాలు టోటల్ సాలిడ్స్ కి రూ 10 పెంచి రూ 285 గా నిర్ణయించి డిసెంబర్ 1 నుండి అమలుపరుచుటకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు నిర్ణయము తీసు తీసుకున్నందున మరియు 2024-25 ఆర్ధికసంవత్సరము నకు గాను రెండవ విడత 10శాతం బోనస్ ప్రకటన చేసినందున కట్లపల్లి సంఘ అధ్యక్షులు ముక్కు వీర వెంకటేశ్వరరావు అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయటం జరిగినది. ఈ పెంచిన పాలసేకరణ ధర మరియు బోనస్ తో కలిపి సమితి పాడి రైతులకు కేజీ ప్యాట్ కు రూ 902 ను కృష్ణా మిల్క్ యూనియన్ చెల్లించభోతుందని ఇది దేశంలోనే పాడి రైతులకు చెల్లిస్తున్న అత్యధిక ధర అని ఈ సందర్భముగా తెలియజేసారు. సమితి ఇటీవల వరద విపత్తు కారణముగా తీవ్రంగా నష్టపోయినను పాడి రైతుల శ్రేయస్సు దృష్ట్యా ఈ సాహసోపేత నిర్ణయము తీసు కొన్నందుకు ఈ సందర్భముగా కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ కు వివిధ సంఘ అధ్యక్షులు రామానుజవత్తర్లపల్లి మడక నందమూరు బల్లిపర్రు నడుపూరు కుదూరు సంఘాల అధ్యక్షులు మోతూకూరి వెంకటేశ్వరరావు నెక్కంటి వెంకట సుబ్బారావు సమ్మెట శివాజీ ఆత్మూరి రత్నమోహన్ రావు కాగిత వెంకట్రావు ధన్యవాదములు తెలియజేయడమైనది మరియు పాడి రైతులకు 2024-25 ఆర్ధికసంవత్సరమునకు గాను రెండవ విడత బోనస్ (ఆగష్టు -24 నుండి నవంబర్-24 వరకు) పది శాతం క్రింద సుమారు 12కోట్లరూపాయలను పాడిరైతులకు డిసెంబర్ లో బోనస్ ప్రకటించినందుకు చైర్మన్ మరొక్కసారి రైతుల అందరి తరపున సంఘ అధ్యక్షులు హర్షం తెలిపారు.

# బహుమతి ప్రధానోత్సవం లో ఎంఈఓ సుధాకర్



**విస్సన్నపేట,నవంబర్ 20 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమాలలో భాగంగా లైబ్రేరియన్ భాను ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో విజేతలకు మండల విద్యాశాఖ అధికారి సుధాకర్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాల్యం నుండి గ్రంథాలయాన్ని ఉపయోగించుకొని మేధావులుగా ఎదగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వరలక్ష్మి పాల్గొన్నారు.లైబ్రరియన్ వందన సమర్పణ నిర్వహించారు.

# జాతీయ గ్రంధాలయ వారోత్సవాల పోటీలలో విశ్వభారతి విద్యార్థుల హవా..




**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** ఇటీవల వారం రోజుల పాటు జరిగిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో స్థానిక విశ్వ భారతీయ స్కూల్ విద్యార్థులు పలు బహుమతులు గెలుచుకున్నారు. హై స్కూల్ ప్రిన్సిపాల్ గౌరీ మాస్టారు అభినందనలు తెలిపారు.విజేతల వివరాలు ఇలా ఉన్నాయి.సైన్స్ టెస్ట్ లో సీనియర్స్ ప్రథమం కె ఎస్ ఎల్ సుమ 10వ తరగతి విద్యార్థి ద్వితీయ స్థానం లలిత జనరల్ నాలెడ్జ్ లో సీనియర్ ప్రథమ స్థానం సుమ ద్వితీయ స్థానం లలిత జూనియర్స్ లో ప్రథమ స్థానం ఆరవ తరగతి విద్యార్థి శ్రీ పూజిత ద్వితీయ స్థానం ఏడవ తరగతి విద్యార్థి హర్షవర్ధన ఎస్సే రైటింగ్ సీనియర్స్ ప్రథమ స్థానం 9వ తరగతి విద్యార్థి దేవి మహిక్షిత ద్వితీయ స్థానం జ్యోతిక డ్రాయింగ్ లో సీనియర్స్ ద్వితీయ స్థానం ఏమిదో తరగతి విద్యార్థి గౌసియా సుల్తాన స్థానం ఏడవ తరగతి విద్యార్థి జశ్విత విజేతలుగా నిలిచారు విజేతలైన విద్యార్డులను ప్రిన్సిపాల్ ఏ.గౌరీ ప్రసాద్ అభినందనలు తెలియచేశారు.

# మయూరి శ్యామ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..



**గూడూరు,నవంబర్ 20 (వార్తాప్రభ) :** శ్రీ కృష్ణ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి.శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) దాతృతము తో గుడూరు పట్టణం గమళ్ళపాలెంలో ఉన్న ఓం సాయి రాం వసతి గృహం మరియు గూడూరు పట్టణం, గమల్లపాలెంలో ఉన్న యెప్మా సౌజన్యముతో మై ఫ్రెండ్స్ అసోసియేషన్ వసత గృహంలోని నిరాశ్రయులకు నెలలో ఒక రోజు క్రమం తప్పకుండా జరిగే అన్నదాన కార్యక్రమాన్ని ఈ రోజు బండి వనమ్మ మూడవ వర్ధంతిని పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ మీరందరూ వృద్ధులు కనుక తగు జాగ్రత్తలు తీసుకొని జీవితాన్ని ఆనందంగా గడపాలని , అదేవిధంగా తాను చేయు ఈ సేవా కార్యక్రమాలకు ఆ దేవ దేవుడు శ్రీ కృష్ణ పరమాత్మడు ఆశీస్సులు , నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బండి కృష్ణయ్య , బండి వనమ్మ దీవెనలుతో పాటు మయూరి స్వీట్స్ & బేకరీ మరియు వనజాకృష్ణ కళ్యాణమండపం సహాయ సహకారాలతో నిర్వహించడం జరుగుతున్నదని మయూరి శ్యామ్ యాదవ్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మయూరి శ్యామ్ యాదవ్ మరియు వారి సతీమణి మహేశ్వరి, చెల్లెలు ఉష ,కేర్ టేకర్ కళ్యాణి మరియు కేర్ టేకర్ రమేష్ పాల్గొన్నారు.

# కొండపల్లి మున్సిపాలిటీకి నిధుల కొరత ఉంది

● అసెంబ్లీలో కొండపల్లి మున్సిపాలిటీ సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యే కృష్ణప్రసాద్



**అమరావతి/మైలవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కొండపల్లి మున్సిపాలిటీకి నిధుల కొరత ఉందనీ, మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్య ల గురించి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ అసెంబ్లీ జీరో అవర్ లో ప్రస్తావించారు.రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణ కి అసెంబ్లీలో కొండపల్లి మున్సిపాలిటీలోని పలు సమస్యలను పరిష్కరించాలని కోరారు.మైలవరం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక మున్సిపాలిటీ కొండపల్లి మున్సిపాలిటీ అనీ, 2020 డిసెంబర్ లో మున్సిపాలిటీ ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కొండపల్లి మున్సిపాలిటీలో నివసిస్తున్న జనాభా కు అనుగుణంగా,వారికి సేవలు అందించడానికి, వివిధ విభాగాల్లో పని చేయడానికి ఉద్యోగస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది లేరని,దీని కారణంగా రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని వెల్లడించారు.కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక కూడా కోర్టు వివాదాల కారణంగా నిలిచిపోయిందన్నారు. కోర్టు వివాదాలు కూడా ముగిసిపోయి ఇప్పటి కి నాలుగు నెలల సమయం గడిచింద న్నారు.తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందన్నారు.కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటికుళాయి కూడా అమృత్ పథకం కింద గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచి, తర్వాత రద్దు చేశారన్నారు. దయచేసి కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం తక్షణమే మళ్ళీ టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

# తేలప్రోలు లో ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు




**గన్నవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) :** ఉంగుటూరు మండలం, తేలప్రోలు లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా తేలప్రోలు గ్రంధాలయం శాఖ నందు గ్రంథ పాలకుడు(లైబ్రియన్) బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నవంబర్ 14 తేదీ నుండి 20వ తేదీ వరకు జడ్పీ హైస్కూల్, ఎంపీపీ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్, క్విజ్, వ్యాస రచన, డ్రాయింగ్, ముగ్గులు, స్కిప్పింగు మొదలగు పోటీలు జూనియర్స్ సీనియర్స్ విభాగాలలో నిర్వహించారు. అనంతరం నవంబర్ 20వ తేదీన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలలో తేలప్రోలు గ్రామ సర్పంచ్ లాం దిబోరా ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయిని రాలు కే వసంత, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పాల సేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్



**కృత్తివెన్ను,నవంబర్ 20 (వార్తాప్రభ) :** రైతు పక్షపాతిగా పేరొందిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 1 డిసెంబర్ 2024 నుండి పాల సేకరణ ధర లీటరుకు రూ.2 శాతం పెంచుటకు కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలకవర్గ సభ్యులు నిర్ణయం తీసుకోవడం పట్ల బంటుమిల్లి మండల పరిధిలోని వివిధ సంఘాల అధ్యక్షులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ పెరిగిన పాల సేకరణ ధర తో 11శాతం వెన్న గల గేదె పాలకు రూ 90.20 మరల 4 మాసములకు 10 శాతం బోనస్ తో కలిపి 11 శాతం వెన్న గల గేదె పాలకు రూ. 99.22 ధర చెల్లించటం భారతదేశ చరిత్రలోనే గర్వకారణం అని పాడి రైతు సంక్షేమం పశు సంక్షేమము క్రింద కోట్ల రూపాయలు ఖర్చు చేయడం క్షీర బందు కళ్యాణమ-స్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశు పోషణ లో మెళుకువలు మేలైన యాజమాన్య పద్ధతులు గూర్చి పాడి రైతులకు తెలియజేస్తున్నారు, గత అగష్టు నెలలో విజయవాడ లో వరదల వలన పాల ఫ్యాక్టరీ నీట మునిగి 70 కోట్ల రూపాయల పై చిలుకు నష్టం వాటిల్లినప్పటికి రైతు శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని పాల ధర పెంచడం పట్ల రైతు బాంధవుడిగా పేరుపొందిన కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలకవర్గ సభ్యులకు మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వర బాబు మల్లేశ్వరం మలపరాజుగూడెం నీలిపూడి యండపల్లి నారాయణపురం సంఘాల అధ్యక్షులు పేపేటి వీరమ్మ పుప్పాల శ్రీ రామమూర్తి పాశం శివ నాగ వర ప్రసాద్ సుంకర సాయి బాబు తిరుమాని సత్యనారాయణ లు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తిస్తే ఫోక్సో చట్టం: కలెక్టరు షాన్ మోహన్




**కాకినాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** జిల్లాలో బాలల పట్ల అనుచితంగా, అసభ్యంగా ప్రవర్తించే వారి పట్ల పోక్సా చట్టం క్రింద కఠినమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టరు షాన్ మోహన్ సగిలి తెలిపారు.అంబేద్కర్ భవన్ స్టేడియంలో ఐసిడిఎస్, విద్య,పోలీసు శాఖల ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి ముఖ్య అతిధిగాను, అసిస్టెంట్ కలెక్టరు హెచ్.ఎస్.భావన, కాకినాడ డిఎస్పీ రఘువీర్ విష్ణు గౌరవ అతిథులుగాను హాజరై జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు షాన్ మోహన్ ప్రసంగిస్తూ ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అపురూపమైన దశని, దాన్ని మధురమైన ఘట్టంగా నిలిపేందుకు బాలలకు ప్రత్యేక హక్కులు కల్పించి,వారి రక్షణ కొరకు పోక్సా వంటి కఠినమైన చట్టాలను అమలు చేయడం జరుగుతోందన్నారు. అయినప్పటికీ బాలల పట్ల లైంగిక అకృత్యాలు, హక్కుల హననం కొనసాగడం దురదృష్టకరమని, ఇటువంటి దురాగతాలను అరికట్టవలసిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.బాలల పట్ల జరుగుతున్న అమానుష సంఘటనల పట్ల ఆవేదనతో ఆయన కొద్ది సేపు ఉద్వేగానికి లోనయ్యారు.చైల్డ్ సేఫ్ జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దే లక్ష్యంగా జిల్లాలో 6నెలల పాటు ఉద్యమ కార్యాచరణను అమలు చేపట్టి, చైల్డ్ అబ్యూజ్ నివారణకు గుడ్-బ్యాడ్ టచ్ గురించి, బాలబాలికల్లోను,పిల్లల హక్కులు,రక్షణ,పోక్సో చట్టం పట్ల పెద్దలలోను విస్తృత అవగాహన కల్పిస్తున్నామన్నారు. పిల్లల పట్ల ఎవరైనా అనుచితంగాను వ్యవహిస్తే పోక్సో చట్టం క్రింద కఠినమైన చర్యలు గైకొంటామని ఆయన స్పష్టం చేసారు.తమ పట్ల ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే బాలలు 1098,112 హెల్ప్ లైన్లకు ఫోన్ చేయవచ్చునని, 7331126044 నెంబరుకు వాట్సాప్ ద్వారా కూడా తెలియజేసి తక్షణ సహాయం పొందవచ్చునన్నారు. అలాగే 112 కంట్రోల్ రూమ్ నెంబరుకు సభికుల నుండి ఫోన్ చేయించి,అత్యవసర రక్షణ పోలీసు శాఖ ద్వారా ఎలా పొందవచ్చో లైవ్ డెమో ద్వారా కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో బాలల హక్కుల దినోత్సవం పురస్కరించి జిల్లాలో వివిధ అంశాలలో ప్రతిభను చాటిన విద్యార్థినీ,విద్యార్థులకు ఆయన ప్రసంశా పురస్కారాలను పంపిణీ చేశారు.అలాగే పియం కేర్స్, సియం కేర్స్ పథకాల క్రింద సంరక్షణ పొందుతున్న పిల్లలకు బహుమతులును అందజేశారు.బాలల రక్షణకు ఏర్పాటు చేసిన అత్యవసర రక్షణ వ్యవస్థల ఫోన్ నెంబర్లతో ముద్రించిన గోడపత్రికను ఆవిష్కరించారు. అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్.భావన, కాకినాడ డిఎస్పీ రఘువీర్ విష్ణు, ఐసిడిఎస్ పిడి కె.ప్రవీణ, డిఈఓ పి.రమేష్ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా బాలబాలికలకు శుభాకాంక్షలు తెలిపి, తమ హక్కులను, రక్షణ వ్యవస్థలను ఏవిధంగా వినియోగించు కోవాలో వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ కమీషన్ సభ్యులు టి.ఆదిలక్ష్మి, కార్మిక శాఖ ఎసి యం.బుల్లిరాణి, డిఆర్డిఏ ఏపీడీ యంయం.జిలానీ, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి సిహెచ్.వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ,జానపద సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.

# మెడికవర్ లో ప్రపంచ సీఓపీడీ దినోత్సవం

● అవగాహన కల్పించిన మెడికవర్ హాస్పిటల్స్, కాకినాడ ప్రముఖ పల్మనాలజిస్టు డాక్టర్ భీమశంకర్




**కాకినాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్(సీఓపీడీ) ఇది ఊపిరితిత్తులకు వచ్చే దీర్ఘకాలిక వ్యాధి అని, సీఓపీడీ సమస్య 65 ఏళ్లు పైబడిన వారిలో ఎక్కువగా ఇది చిన్నవయ స్సు వాళ్లకూ వచ్చే అవకాశం కనిపిస్తుందని ప్రముఖ పల్మోనాలజిస్టు డాక్టర్ భీమశంకర్ అన్నారు.ఇది చిన్న వయస్సు వాళ్లకూ వచ్చే అవకాశం ఉందని అన్నారు.దీన్ని పూర్తిగా నయం చేయలేకపోయినా.. దీన్ని నివారించ్చుని, ఎన్నో చికిత్సలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఈ జబ్బులో శ్వాసనాళాలు, లంగ్ టిష్యూ యాల్వియోలై బాగా దెబ్బతింటా యని,క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీస్ ఊపిరితిత్తులకు గాలిని తీసుకువెళ్లే వాయుమార్గాలను ప్రభావితం చేస్తుందన్నారు. మఈ కార ణంగా కావాల్సినంత ఆక్సిజన్ ఊపిరితిత్తులకు అందదని,దీంతో రోగి శ్వాస తీసుకోవడానికి చాలా ఇబ్బందిపడతాడన్నారు. దీని కారణంగా శ్వాసనాళాలు తగ్గిపోవటం ప్రారంభిస్తాయన్నారు. రోగి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది పడతారన్నారు.దగ్గు, శ్లేష్మంబుూ, గురకకు వంటి సమస్యలు ఎదురవుతాయన్నారు. సీఓపీడీ కారణంగా గుండె సంబంధ వ్యాధులు,గుండెపోటు, ఊపిరితిత్తుల కేన్సర్లతో మర ణం సంభవించే ప్రమాదం ఉందన్నారు. సీఓపీడీ బీడి/సిగరెట్ తాగే వారిలో 90 శాతం వస్తుందన్నారు. వాతావరణ కాలుష్యం వల్ల, పరిశ్రమలు, గనుల్లో పనిచేసే వారికి, దుమ్ము ధూళికి గురయ్యే వారికి వస్తుంది. సెకండ్ హ్యాండ్ స్మోకింగ్ కారణంగా వచ్చే ప్రమాదం ఉందన్నారు.చిన్న వయస్సులోనే జన్యు సంబంధ వ్యాధుల వల్ల కూడా సీఓపీడీ వస్తుందన్నారు. అల్ఫా 1 యాంటిట్రిప్సిన్ తక్కువ ఉండటం వల్ల రావచ్చునన్నారు.శ్వాస ఆడకపోవటం, దీర్ఘకాలికంగా గళ్లపడటం, శ్వాసలో పిల్లికూతల,శ్వాసలో గురగుర శబ్దాలు,తమ పనులను తామే చేసుకోలేక పోవడం,గురక,ఛాతీ బిగుతుగా మారడం,కఫంతో కూడిన దగ్గు,తరచుగా శ్వాస కోశ ఇన్ఫెక్షన్లు,నీరసం,బరువు తగ్గడం,చీలమండలు, పాదాలు,కాళ్ల వాపు వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు.జనరల్ మెడిసిన్ డా.వసంత కుమార్ మాట్లాడుతూ స్మోకింగ్‌కు దూరంగా ఉండటం,దుమ్ము,ధూళి ప్రాంతాల్లో పనిచేసేవారు మాస్కులు ధరించడం ద్వారా ఊపిరితిత్తులకు ఇబ్బంది కలగకుండా జాగ్రతవహించాలన్నారు. సెకండ్ హ్యాండ్ స్మోకింగ్‌కు దూరంగా ఉండాలన్నారు.దుమ్ము,ధూళి ప్రాంతాల్లో పనిచేసేవారు మాస్కులు ధరించడం వల్ల ,అలర్జీ పదార్థాలకు దూరంగా ఉండటం వల్ల, పోషకాహారం తీసుకుంటూ ప్రతి రోజూ కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం చేస్తూ ప్రాణాయామంతో ఊపిరితిత్తుల సామర్థ్య%శీ% పెంపొందించుకోవచ్చునన్నారు. 60 ఏళ్లు పైబడిన వారంతా క్రమం తప్పకుండా ఫ్లూ,నిమోనియా వ్యాక్సిన్లు వేయించుకోవడం వల్ల సీపీఓడీని నివారించవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమములో డా. భీమశంకర్, డా.వసంత కుమార్, డా.జగదీశ్వర రావు,సెంటర్ హెడ్ శుభాకర రావు,మెడికల్ సూపరింటెండెంట్ డా. గౌతమ్ రామ్, ఆపరేషన్స్ మేనేజర్ ఖాద్రి పాలుగుని సీఓపీడీకి సంబంధించి పరీక్షలు అతి తక్కువలో అందించే గోడపత్రిక ఆవిష్కరించారు.

# శివ నామ స్మరణతో మారు మ్రోగిన హనుమాన్ జంక్షన్ మరకత శివలింగ ప్రతిష్ఠ







**హనుమాన్ జంక్షన్,నవంబర్ 20 (వార్తాప్రభ) :** బాపులపాడు గ్రామంలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ శ్రీశైల మల్లిఖార్జున బ్రహ్మసూత్ర మరకతలింగ ప్రతిష్ఠా మహోత్సవం బుదవారం ఉదయం 9-09 గంటలకు అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. ఈ శివాలయంలో మరకత మల్లిఖార్జున స్వామి, లింగ ప్రతిష్ట , శ్రీ భ్రమరాంబ అమ్మవారి ప్రతిష్ట, శ్రీ వీరభద్రస్వామి ప్రతిష్ట , శ్రీ ఆంజనేయ ద్వారపాలక ప్రతిష్ట, శ్రీ నందీశ్వర ప్రతిష్ట లు నిర్వహించారు. తెల్లవారు ఝాము నాలుగు గంటల నుండి గో పూజా, గణపతి పూజా, యాగశాల మండలార్చన , మూల మంత్ర హొమములు నిర్వహించారు. ప్రధాన దాతలు కమిటీ సభ్యులు గూడవల్లి చిన్నా, కొల్లి వెంకట్రా వ్ , వీరమాచినేని నాగయ్య , గొట్టిపాటి రాంబాబు, గూడపాటి రత్న శేఖర్ , తమిరి రమేష్ , అడపా సత్యన్నారాయణ, గొట్టుముక్కల రాము, బందారు వేంకటేశ్వరరావు దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రతిష్ఠా మహొత్సవం లో పాల్గొన్నారు. అనంతరం 45 అడు గుల ఎత్తులో ఉన్న 8 టన్నుల ధ్వజ స్తంభం కు భక్తులు అత్యధిక సంఖ్యలో తరలి వచ్చి పూజా కార్యక్ర మాలు నిర్వహించిన అనంతరం భక్తుల శివనామ స్మరణ మారుమ్రోగటంతో ధ్వజస్తంభా న్ని ప్రతిష్టించారు. ముముక్షు జన మహా పీఠాధిపతి శ్రీమాన్ గౌరు శ్రీకృష్ణ , అర్వపల్లి బుచ్చి రామ శర్మ , ఒసురి మురళీ కృష్ణ చార్యులు ప్రతిష్ఠా మహొత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. హనుమాన్ జంక్షన్ చుట్టు పక్కల వంద గ్రామాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తు లు తరలి వచ్చారు. 100 సంవత్సరాల తరువాత ప్రధాన గ్రామమైన బాపులపాడు లో శివాల యం ఏర్పాటు చేయటం ఆలోచన రావటం ఆచరణలో పెట్టడం వారి పూర్వ జన్మ సుకృతం.

# గ్రంథాలయ వారోత్సవాల విజేతల కు బహుమతులు అందజేత



**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖ గ్రంథాలయం పెడన వారి 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవంల ముగింపు సందర్భంగా, మంగళవారం పెడన పట్టణంలో వివిధ స్కూల్స్ కు సంబంధించిన విద్యార్థులు, గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన,చిత్రలేఖనం, వ్యాసరచన,జనరల్ నాలెడ్జ్, మొదలగు అంశాల మీద విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గౌరవ కటకం నాగకుమారి ప్రసాద్ గ్రంథాలయశాఖ అభివృద్ధి కమిటీ చైర్మన్ బల్ల మల్లికార్జున ప్రసాద్. వహాబ్ ఖాన్, మహమ్మద్ హామీదుల్ల వేముల రమేష్ కట్ట గణేష్ పైడిమర్రి దుర్గారావు.గౌరీ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

● గన్నవరం నియోజకర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) :** ముఖ్య మంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలు స్తుందని గన్నవరం నియోజకవర్గ శాసనస భ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవ రం నియోజకర్గం ఉంగుటూరు మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన మస్తాన్ వలికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 1,13,265/- సీఎంఆర్ఎఫ్ చెక్కును అలానే గన్నవరం మండలం సూరంపల్లికి చెందిన కొప్పుల సుశీలకు ము ఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 2,00,000 చెక్కును భదిత కుటుంబ సభ్యులకు బుధవారం గన్నవరం నియోజక వర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు . ఆపదలో ఉన్న ఎన్నో కుటుం బాలను సీఎం సహాయ నిధి ఆపద్బందువు నిగా అదుకుంటుందని ఆయన తెలిపారు. మానవతా దృక్పథంతో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ముఖ్య మంత్రి చంద్రబాబు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని అన్నారు. బాధితులు అవసరమైన సమయం లో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలసిన వేదవ్యాస్



**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్ర ము ఖ్యమంత్రి టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు వేద వ్యాస్ బుధవారం సాయంత్రం సీఎం కార్యాలయంలో కలిశారు. గత రెండు రోజుల క్రితం ముఖ్యమంత్రి సోదరుడు రామ్మూర్తి నాయుడు పరమపదించిన నేపథ్యంలో సీఎంను వ్యాస్ పరామర్శించారు. రామ్మూర్తి మృతికి తన సంతాపాన్ని తెలియచెప్పారు. అలాగే మరికొన్ని 'ఇతర' విషయాలపై కూడా కొద్దిసేపు చర్చ జరిగింది.

## కొండా మోహన్ శర్మ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం



**కుత్బుల్లాపూర్ నవంబర్ 20 (వార్తాప్రభ)** : కుత్బుల్లాపూర్ కు చెందిన శ్రీ గాయత్రి బ్రాహ్మణ పరిషత్ వ్యవస్థాపకుడు కొండా మోహన్ శర్మ మృతి పట్ల శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు గోలపాటి కృష్ణ మోహన్ ముఖ్య సలహాదారులు రమేష్ కుమార్ సర్వేపల్లి, బ్రాహ్మణ సంఘం నాయకులకు సాయిబాబాలు బుధవారం వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా గోగులపాటి కృష్ణమోహన్ మాట్లాడుతూ...కుత్బుల్లాపూర్ లో బ్రాహ్మణుల కార్తీక వనభోజనాలు అనగానే అందరికీ గుర్తుకు వచ్చే పేరు కొండా మోహన్ శర్మ పేరని అన్నారు. పుష్కరకాలంగా పంచాంగాలు ముద్రిస్తూ, బ్రాహ్మణులకు కార్తీక వనభోజనాలు నిర్వహిస్తూ, తీర్థయాత్రలు చేపడుతూ, అద్దె భవనం తీసుకొని లాభాపేక్ష లేకుండా మాస శివరాత్రులు ఆబ్దిక కార్యక్రమాలను నిర్వహిస్తూ అందరి మన్ననలు చూరవన్న కొండ మోహన్ శర్మ ఆకాల మరణం బ్రాహ్మణ సమాజానికి తీరని లోటుని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ఆర్థికంగా వెనుకబడిన కొండా మోహన్ శర్మ కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సాయం అందజేయదలచిన వారు 9700 007653 నెంబర్కు వాట్సప్ ద్వారా సంప్రదించాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది.

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, నవంబర్, 20:(వార్తా ప్రభ)**పేద మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. జవహర్ నగర్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ రిజ్వాన బేగం - యూసుఫ్ అనారోగ్యంతో చికిత్స పొందారు. సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా వైద్య పరీక్షల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన 60,000 వేల రూపాయల చెక్కును వారికి అందచేశారు. శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే ప్రభుత్వం యొక్క ముఖ్య ఆలోచన అని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాట్లా వినయ్ కుమార్, నాయకులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



**శేరిలింగంపల్లి,నవంబర్20(వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లీ తాండా సీనియర్ నాయకులు శ్రీరామ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో బుధవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ హరిహరసుతుడు అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు,సుఖ సంతోషాలు చేకూరుతాయి. శరణంటూ ఆశ్రయించిన వారిని కాపాడే దైవం హరిహర సుతుడు అయ్యప్ప అని అన్నారు. స్వామి వారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ప్రజలపై అయ్యప్ప స్వామి వారి చల్లని చూపు తప్పక ఉంటుందని పేర్కొన్నారు .తదంతరం వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివసింగ్,సీనియర్ నాయకులు, నర్సింగ్ నాయక్, ప్రభాకర్,ప్రకాశ్,బాబులు నాయక,అయ్యప్ప స్వాములు,భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## "రామ్ రాజ్ కాటన్" షోరూమ్ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**మల్కాజిగిరి:నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని భవాని నగర్ లో రామ్ రాజ్ కాటన్ షోరూమ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజు హాజరయ్యారు.

## ఎమ్మెల్యే గాంధీ పై చేసిన వ్యాఖ్యలు సరికాదు-చిరుమర్తి రాజు.



**కూకట్ పల్లి,నవంబర్20(వార్తాప్రభ):** శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పై బిఆర్ఎస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు చేసిన వాక్యాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిరుమర్తి రాజు తీవ్రంగా ఖండించారు.గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన ఘనత మీది మీ పార్టీది మీరు మీ నాయకులు నోటికీ వచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.మా ప్రభుత్వం వచ్చాక 50 వేల ఉద్యోగాలు ఇచ్చాం. ప్రజలకు అందుబాటులో ఉన్నాం మీ కేసీఆర్ ఫామ్ హౌస్ కి మాత్రమే పరిమితమయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు మమ్మల్ని మా పార్టీని ఆదరించి అధికారం ఇచ్చారు మేము వారికోసం మాత్రమే పని చేస్తామని అన్నారు. మీరు అధికారం పోయిందని అహంకారంతో అక్కసుతో నోటికొచ్చినట్లు మతి ప్రేమించి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.త్వరలో మీరు గత పది సంవత్సరాలు మీరు చేసిన పాపాలు కబ్జాలు అవన్నీ బయటికి తీసే రోజు దగ్గరలో ఉన్నాయి.నిత్యం ప్రజల్లో ఉంటున్నటువంటి మా ముఖ్యమంత్రి మా నాయకుడు రేవంత్ రెడ్డి పై గాని మా శేర్లింగంపల్లి శాసనసభ్యులు ఎమ్మెల్యే,పిఏసి చైర్మన్ ప్రజానాయకుడు అరికెపూడి గాంధీ పై ఇలాంటి మాటలు ఇంకొకసారి మాట్లాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు.మా ప్రజాపాలన ప్రభుత్వాన్ని చూసి తట్టుకోలేక ఏం మాట్లాడుతురో మీకే అర్థం కావట్లేదు.చౌకబారిని మాటలు మాట్లాడితే ఊరుకోమని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు,నోరు అదుపులో పెట్టుకోవాలని అన్నారు.

## విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టండి

- ఉన్నత శిఖరాలకు ఎదగండి
- నేటి పౌరులు రేపటి పౌరులు
- ఎస్ ఐ జుబేదా బేగం

**భద్రాద్రి కొత్తగూడెంనవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**సుజాతనగర్, చదువుపై దృష్టి సాధించాలని నేటి పౌరులే రేపటి పౌరులని మాదకద్రవ్యాలు దూరంగా ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుజాతనగర్ ఎస్సై జుబేదా బేగం విద్యార్థి విద్యార్థులకు తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా పిల్లల దుర్వినియోగం సీసీటీవీ పనిచేసే తీరు మాదకద్రవ్యాల నివారణ క్రమశిక్షణ బాల్య వివాహాలు 18 సంవత్సరాల లోపు పిల్లలు డ్రైవింగ్ చేయడం వాటి వల్ల కలిగే నష్టాలు సైబర్ నేరాలు తదితర అంశాలపై విద్యార్థిని విద్యార్థుల కు పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి వివరించారు మానవ అక్రమ రవాణా లాభపేక్షతో దోపిడీ చేసే లక్ష్యంతో బలవంతంగా మోసం చేసి మోసం ద్వారా వ్యక్తుల నియామకం రవాణా బదిలీ ట్రాఫిక్ లైంగిక దోపిడీకి బలవంతంగా తయారైన వ్యక్తులు చేతిలో చిక్కుకొని మూసివేయబడిన తలుపుల వెనుక చిక్కుకోవడం దోపిడీ చేయడం దుర్వినియోగం చేయడం ఇది తీవ్రమైన నేరం అన్నారు ఆడ పిల్లల దుర్వినియోగం శారీరక లైంగిక భావోద్వేగా మరియు మానసిక వేధింపులు నిర్లక్ష్యం చేయడం ముఖ్యంగా తల్లిదండ్రులు సంరక్షకులు పిల్లల దుర్వినియోగం అనేది పిల్లలకి అసలైన లేదా సంభావ్య అన్యాయమైన హానిని కలిగించే క్రిమినల్ అభియోగాన్ని వేరువేరు ప్రమాణాల్లో కలిగి ఉంటాయి అన్నారు సి సి టీవీలు నేరాలను నిరోధించటానికి దుకాణాలు మరియు బహిరంగ ప్రదేశాల్లో ఉపయోగించబడుతునాయని సమాజ భద్రత గురించి ప్రజలకు భరోసా ఉంటుందని సీసీటీవీ వల్ల ప్రజలకు భద్రత కలుగుతుంది అన్నారు సైబర్ నేరగాళ్లు బెదిరింపు కరమైన వ్యాఖ్యలు చేస్తూ పలు రకాల యాపులతో మోసాలకు పాల్పడుతున్నారని వారి నుంచి జాగ్రత్తగా వ్యవహరించాలి అన్నారు ఈ రోజుల్లో సెల్ ఫోన్ ప్రతి ఒక్కరి చేతిలో ఉంటుందని సైబర్ మోసాలకు దూరంగా ఉండాలని వివరించారు దీనితో పాటుగా యువతరాన్ని దారి మళ్ళించే చెడు మార్గాలు ఎన్నో మన కళ్ళ ముందు ఉంటున్నాయని దురాలవాట్లలో మాదకద్రవ్యాలు వినియోగం తీవ్రమైందని ధూమపానం మద్యపానం




వంటి వ్యసనాలకు యువత బానిసై ఇబ్బందులు పడుతున్నారు అని అక్రమ వ్యాపారాలు కొనసాగించేవారు దొంగ రవాణా కు పాల్పడి కోట్లాది రూపాయలని సంపాదించి గడిస్తుంటే యువత వాటిని ఉపయోగిస్తూ చెడిపోయి దేశానికి మన ఇంటిని మోసం చేసుకుంటూ వీటికి అలవాటు పడుతూ విద్యార్థులు యువకులు చదువును వదిలి సర్వసం కోల్పోయి నిర్భాగ్యులవుతున్నారు అన్నారు ఒక్కసారి చెడు వ్యసనాలకు బానిసలు అయిన తర్వాత చెడు మార్గాల కోసం ఎలాంటి ఆకృత్యాలు నేరాలు చేయడానికి కూడా వెనకాడరని నేరానికి పాల్పడుతున్న వారికి చట్టపరంగా కఠినంగా శిక్ష అర్హులు అవుతారన్నారు విద్యార్థుల్లో క్రమశిక్షణ చాలా అవసరమని గురువులు తల్లిదండ్రులు వారు చెప్పే మంచి మాటలు నియమాలు ఆదేశాలను పాటించడం వల్ల అభివృద్ధి పదంలో ముందుకు నడుస్తూ ఉన్నత శిఖరాలను అందుకుంటారు అని విద్యార్థులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ డి రవి ప్రతాప్ స్కూల్ పాఠశాల ఉపాధ్యాయుని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికను అడ్డుకోవడం అప్రజాస్వామికం

- ప్రజాస్వామ్య బద్ధంగా జరగనున్న ఎన్నికలను అడ్డుకోవడం నియంత పాలనకు నిదర్శనం
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**కొత్తగూడెంలి: కొత్తగూడెం నియోజకవర్గంలో సింగరేణి సంస్థలోని సింగరేణి టిప్పర్స్ అండ్ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ లో ప్రజాస్వామ్య బద్ధంగా జరగాల్సిన ఎన్నికను నిర్వహించకుండా అప్రజాస్వామ్యంగా అడ్డుకుంటున్నారని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు.ఈసంఘం నాయకులను రెండు వర్గాలుగా విడగొట్టి 8నెలలుగా వారి వద్దకు తిప్పుకుంటూ ఎన్నికలు నిర్వహించకుండా వారి మీద అధికారం పెత్తనం చెలాయిస్తూ తీవ్ర అన్యాయం చేస్తున్నారని.దీంతో ఈఅంశాన్ని కాంగ్రెస్ పార్టీ కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్,టిపిసిసి సభ్యులు జేబీ.శౌరీ ని ఇరువర్గాల వారు కలిసి వారి సమస్యను వివరించగా ఇరువర్గాల వారితో సంప్రదింపులు జరిపి సామరస్య పూర్వకంగా ఎన్నికలు జరిపేందుకు ఒక నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.ఈ క్రమంలో ఈనెల 5వ తేదీ నుంచి 12వ తేదీ వరకు ఆర్.సి వెరిఫికేషన్ నిర్వహించారని వివరించారు.14,15 తేదీల్లో నామినేషన్లు దాఖలు చేయడం,18వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ జరిగిందన్నారు. గురువారం స్థానిక సిఇఆర్ క్లబ్ లో ఎన్నికలకు ఏర్పాట్లు చేసుకొన్నారని.న్యాయవాదులుగా ఈఎన్నికల పర్యవేక్షకులుగా వెళ్ళిన నన్ను,మారపాక రమేష్ లను సిఈఆర్ క్లబ్ లో ఎన్నికల కోసం ఏర్పాట్లు చేసుకోనగా పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి చుంచుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారని తెలిపారు.ఎన్నికలు నిర్వహించడం ఏవిధంగా చట్టవ్యతిరేక కార్యక్రమం అవుతుందో తెలపాలని ప్రశ్నించారు? .పారదర్శకంగా జరగాల్సిన ఎన్నికను అడ్డుకోవడం నియంత వైఖరికి



నిదర్శనమన్నారు.పొట్టచేత పట్టుకొని బ్రతుకుతెరువు కోసం ఈనియోజకవర్గానికి వచ్చిన నాయకులు నియంతలా వ్యవహరిస్తు వారి ఉనికికోసం ఇరు వర్గాల వారిని బానిసలుగా తమ వద్దే పడి ఉండాలని ఒక అధికార దర్పంతో ప్రయత్నిస్తు న్నారని,ఎమ్మెల్యే గారు ఆయన ప్రధాన అనుచరుడు చేసే నియంత పనులని కొత్తగూడెం ప్రజలు గమనిస్తున్నారని,ప్రజాస్వామ్య వ్యవస్థకు నష్టం వాటిల్లేలా ఎలక్షన్లు జరగనీయకుండా అడ్డుకున్న వారికి ఖచ్చితంగా ప్రజాస్వామ్య బద్ధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఇటువంటివి ఒక లాయర్ గా ఈ విషయాన్ని న్యాయస్థానంలోనే తేల్చుకుంటానని స్పష్టం చేశారు.అరెస్ట్ అయిన వారిలో బరిలో ఉన్న ఇద్దరు సహా అసోసియేషన్ సభ్యులు బూర్గుల అనీల్ కుమార్,తానంగి రవికుమార్,మైల చైతన్య పెండ్యాల శ్రీనివాస్ దువ్వ సంపత్ కుమార్ కాంటాత్మక ముఖేష్ సారా మహేందర్ కోలా నాగవర్మ లు వున్నారు.

## విశ్వాసం, భరోసా పెట్టుబడిగా ఉత్పత్తి!!

- నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వినియోగదారులను ఆకర్షించాలి
- డిమాండుకు తగ్గ ఉత్పత్తి చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి
- డైరెక్టర్(ఈ అండ్ ఎం) అండ్ ఆపరేషన్ డి.సత్యనారాయణ రావు



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** వినియోగదారుల విశ్వాసం, భరోసా పెట్టుబడిగా ఉత్పత్తి ఉత్పాదకత చేస్తూ సింగరేణి సంస్థ ముందుకు సాగే విధంగా ప్రతి కార్మికుడు కృషి చేయాలి అని అన్నారు ఆ సంస్థ డైరెక్టర్(ఈ అండ్ ఎం) అండ్ ఆపరేషన్ డి.సత్యనారాయణ రావు. ఈ మేరకు బుధవారం సింగరేణి ఇల్లందు క్లబ్ నందు ఏర్పాటుచేసిన బొగ్గు నాణ్యత వారోత్సవాల ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా డైరెక్టర్ సత్యనారాయణ రావు హాజరై పలు అంశాలను అధికారులకు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు



పాటిస్తూ వినియోగదారులను ఆకర్షించాలి అని అన్నారు. డిమాండుకు తగ్గ ఉత్పత్తి చేస్తూ సంస్థ అభివృద్ధికి పాటుపడాలి అని తెలిపారు. దేశవ్యాప్తంగా సింగరేణి బొగ్గుకు మంచి డిమాండ్ ఉన్నదని, విద్యుత్, సిమెంట్, ఫార్మా, ఐరన్ కంపెనీలకు సింగరేణి సంస్థ బొగ్గు సరఫరా చేస్తున్నది అని తెలిపారు. వేడుకలలో ఆర్జీవన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్, కార్పొరేట్ క్వాలిటీ జిఎం రవికుమార్, ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్ ప్రారంభం

- ప్రారంభించిన పంచాయతీ సెక్రెటరీ నరేందర్



**వలిగొండ:నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**మండల పరిధిలోని వెల్వర్తి గ్రామంలో బుధవారం చిలుముల లక్ష్మీ విల్లాస్ వెంచర్ పోరంబోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా వెల్వర్తి గ్రామపంచాయతీ కార్యదర్శి వీసం నరేందర్ పాల్గొని కొబ్బరికాయ కొట్టి వెంచర్ ప్రారంభించారు అనంతరం సెక్రటరీ ని వెంచర్ పర్మిషన్ గురించి అడగక అన్ని పర్మిషన్లు ఉన్నాయని అవసరం ఉంటే ఆర్టిఐ వేసుకోండి అని పంచాయతీ సెక్రెటరీ సమాధానం ఇచ్చారు అనంతరం ఎంపీఓ ను కేదారేశ్వరుని సంప్రదించగా గ్రామపంచాయతీ సంబంధించింది వారికే ఉంటది మాకు ఎలాంటి సంబంధం లేదు మీరు వార్తలు రాస్తే మేము చూస్తామని సమాధానం ఇచ్చారు

## ఆన్ లైన్ "సమగ్ర సర్వే" డేటా ఎంట్రీ ట్రైనింగ్!!

మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ స్టూడెంట్లకు ఎక్సపెర్ట్స్ ప్రజెంటేషన్



**పెద్దపల్లి/ గోదావరిఖని: నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**ఆన్ లైన్ "సమగ్ర సర్వే" డేటా ఎంట్రీ ట్రైనింగ్ ప్రక్రియను బుధవారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సిస్టం ఇంజనీర్లు, ఎక్సపెర్ట్స్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో సేకరించిన సమగ్ర సర్వే ఫారాలలో ఉన్నటువంటి డేటాను ఆన్లైన్ చేసే ప్రక్రియ అత్యంత పకడ్బందీగా చేయాలని, ఒక చిన్న తప్పిదం కూడా చేయకుండా ఒకటికి రెండుసార్లు చూసుకొని ఆన్ లైన్ ఎంట్రీ చేయాలి అని 175 మంది విద్యార్థులకు రామగుండం నగరపాలక సంస్థ సిస్టం మేనేజర్ సుధాకర్ డెమో ద్వారా వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, సూపరింటెండెంట్, సీనియర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన జనసేన నేత ముమ్మారెడ్డి...



**కూకట్ పల్లి,నవంబర్20(వార్తాప్రభ):**నిజాంపేట్ లో కరూర్ వైశ్యా బ్యాంక్ ఎదురుగా వున్న గోకుల్ భువనం అపార్ట్మెంట్లో మేడిధి వెంకటేశ్వరరావు,వరలక్ష్మి నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరై సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ మన జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్,ఆడబాల షణ్ముఖ, పోలెబోయిన శ్రీనివాస్, కళ్యాణ్,పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరును కలిసిన సింగరేణి అధికారుల బృందం!!

భూ సేకరణ, భూ అనుమతులు అంశాలపై చర్చ

**పెద్దపల్లి: నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను సింగరేణి అధికారుల బృందం మర్యాద పూర్వకంగా కలిశారు. ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్టేట్ జిఎం రాధాకృష్ణ, డీజీఎం కుమారస్వామి, అధికారులు సురేష్, సాంబశివరావు, శ్యామల సింగరేణి సంస్థ భూ సేకరణ, భూ అనుమతులు అంశాలపై చర్చించినట్లు ప్రకటనలో వివరాలను వెల్లడించారు జీఎం కార్యాలయం. కోల్ మైన్లకు సంబంధించిన అనుమతులపై ప్రభుత్వపరంగా సహకారం అందించాలని చేసిన విజ్ఞప్తికి కలెక్టర్ సానుకూల స్పందన తెలిపినట్లు పేర్కొన్నారు.



# ఎడిటోరియల్

## వాలంటీర్లకు షాక్ ఇచ్చేసినట్లేనా...?

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాలంటీర్లకు ఇస్తున్న గౌరవ వేతనం అయిదు వేల నుంచి పది వేల రూపాయలకు పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చారు. అయితే ఇపుడు అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా వాలంటీర్ల విషయంలో హామీ అమలు కాలేదు. దాంతో ప్రభుత్వం ఆలోచనలు ఏమిటి అన్నది ఎవరికీ అర్థం కావడం లేదు. వాలంటీర్లు అయితే ఇప్పటికే నిరసనలు ఆందోళనలు చేస్తూ పోతున్నారు.కానీ ప్రభుత్వం పెద్దగా వాటిని పట్టించుకోవడం లేదు. ఈ నేపథ్యంలో అసలు ప్రభుత్వం ఆలోచన ఏమి ఉంది అన్నది వైసీపీ నేతలు శాసనమండలి వేదికగా ద్వారా చాలా వరకూ బయట పెట్టే ప్రయత్నం చేశారు. శాసన మండలిలో ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ దీని మీద ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దానికి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి బదులిస్తూ వాలంటీర్ వ్యవస్థ అన్నదే లేదని చెప్పారు. వాలంటీర్ల వ్యవస్థను రెగ్యులర్ చేయలేదు వైసీపీ ప్రభుత్వం అని ఆయన అసలు విషయం చెప్పారు. గత ఏడాది ఆగస్టు తరువాత వాలంటీర్ల వ్యవస్థను రెగ్యులర్ చేస్తూ వైసీపీ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకోలేదని చెప్పారు.దాంతో ప్రభుత్వం ఏపీలో వాలంటీర్ల వ్యవస్థ మనుగడ లేకుండా పోయిందని మంత్రి చెప్పడం విశేషం. వాలంటీర్లను కొనసాగించేందుకు ప్రభుత్వం ఆలోచించిన మాట నిజమే కానీ అసలు వ్యవస్థ లేని చోట ఏమి చేయాలని మంత్రి అనడం విశేషం. అంతే కాదు లేని ఉద్యోగులకు ఎలా వేతనాలు చెల్లించాలని మంత్రి డోలా ఎదురు ప్రశ్నించడంతో వైసీపీ కి అది షాక్ గా మారింది. అంతే కాదు జగన్ కి తాను అధికారం కోల్పోతున్నాను అన్నది ముందే తెలిసిందా అందుకేనా వాలంటీర్ల వ్యవస్థను క్రమబద్ధీకరణ చేయలేదని మంత్రి సెటైర్లు పేల్చారు.ఎన్నికల హడావుడిలో తాము వాలంటీర్ల వ్యవస్థను రెగ్యులర్ గా చేసి ఉండకపోవచ్చుని ఇపుడు జీవోతో ఎందుకు వారిని కొనసాగించరాదు అని బొత్స సత్యనారాయణ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అయితే మే వరకూ తామే వేతనాలు చెల్లించామని వాలంటీర్ వ్యవస్థను గత ప్రభుత్వం కొనసాగించి ఉంటే తాము వారిని కంటిన్యూ చేసేవారమని మంత్రి బదులిచ్చారు.అంటే తప్పు వైసీపీ ప్రభుత్వం చేసిందని మంత్రి సూటిగానే చెప్పేశారు. మాకు వాలంటీర్ వ్యవస్థ మీద విశ్వాసం ఉంది అంటేనే ఆ వ్యవస్థ అయితే ఏపీలో ప్రస్తుతం లేదని తేల్చేశారు. దీనిని బట్టి వాలంటీర్లకు భారీ షాక్ ఇచ్చేసినట్లే అని అంటున్నారు.ఏపీలో 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రెండు లక్షల అరవై వేల మంది దాకా వాలంటీర్లను తీసుకుంది. అయితే వారి సేవలను వైసీపీ ప్రభుత్వం జీవో 5 ద్వారా తీసుకొచ్చిందని చెబుతున్నారు. అలా ఏటేటా వారిని రెగ్యులర్ చేయాల్సి ఉందని కానీ 2023 సెప్టెంబర్ తరువాత దీనిపై ఎటువంటి ఉత్తర్వులు వెలువరించలేదని ప్రభుత్వం చెబుతోంది. మొత్తానికి చూస్తే వాలంటీర్ల సేవలను కొనసాగించడం లేదని అంటోంది. ఒక విధంగా వారిలో రాజీనామాలు చేసిన వారిని పక్కన పెట్టినా ఇంకా లక్షన్నర మంది దాకా ఉన్నారు.వారందరినీ పది వేల నెలవారి గౌరవ వేతనంతో కొనసాగించడం తడిసి మోపెడు అవుతుంది. ప్రస్తుతం ఖజానాలో కూడా అంత సొమ్ము లేదని అంటున్నారు. పైగా వాలంటీర్ల సేవలను తీసుకోకపోతే పని జరగదు అన్న వాతావరణం కూడా లేదు. దాంతో కూటమి ప్రభుత్వం వారి విషయం అలా పక్కన పెట్టినట్లు అయింది అని అంటున్నారు. అదే టైం లో వారిని రెగ్యులరైజ్ చేయలేదని వైసీపీ మీద భారీ బండను వేసింది. దాంతో వాలంటీర్లు ఇపుడు వైసీపీ మీద మండుతారా లేక కూటమి మీద ఆగ్రహిస్తారా అన్నది చూడాల్సి ఉంది.

## ధ్యానంతో మానసిక ప్రశాంతత

**ప్రముఖ పిరమిడ్ ధ్యాన గురువు ఆర్ వెంకటేశ్వర రావు**




**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విద్యార్థులు ధ్యానంతో మానసిక ప్రశాంతతను పొందవచ్చుని ప్రముఖ ఫిరమిడ్ ధ్యాన గురువు ఆర్ వెంకటేశ్వరరావు అన్నారు. పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సర్వీస్ స్పెక్ట్రమ్ క్లబ్ ఆధ్వర్యంలో 'శ్వాస మహా విజ్ఞానం' పేరుతో ధ్యాన శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఒత్తిడిని తగ్గించుకోవటం ద్వారా విద్యార్థులు ఎన్నో విజయాలను సొంతం చేసుకోవచ్చున్నరు. దానికి ధ్యానం అండగా ఉంటుందన్నారు. దృష్టి కేంద్రీకరణకు ఉపయోగపడే పద్ధతులను వివరించారు. అలాగే నిత్యం కొంత సమయం ధ్యానానికి కేటాయించాలని తద్వారా జీవితంలో ఎన్న చక్కని అంశాలు చోటు చేసుకుంటాయన్నారు. కళాశాల కార్యదర్శి చిట్టా అమర్‌సుధీర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడిని ఎదుర్కొవంటానికి ధ్యానం చక్కని మార్గమన్నారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, డాక్టర్ సురేష్ అధ్యాపకులు డాక్టర్ షేక్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ అవార్డు విజేత కు సన్మానం



**వాల్మీకిపురంనవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వాల్మీకిపురం గుండ్లూరి సుబ్బలక్ష్మి చంద్రశేఖర్ సొసైటీ (జివిఎస్సిఎస్ సొసైటీ) తరఫున కన్నెమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ టీచర్ గా పని చేస్తున్న లక్ష్మీనరసింహ శాస్త్రి జాతీయ స్థాయిలో ఐదు సార్లు ఇన్స్పైర్ అవార్డునీ గెలుచుకున్న వారిని బుధవారం సన్మానించి సత్కరించామని మండల విద్యాశాఖ అధికారి మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కలిచర్ల హెడ్ మాస్టర్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెం లో ఘనంగా 57వ గ్రంథాలయం వారోత్సవాలు

**రెడ్డిగూడెం నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి):**రెడ్డిగూడెం మండలం గ్రంథాలయం శాఖ గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. బుధవారం శాఖ గ్రంథాలయంలో ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రెడ్డిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి, ఆలోచనా పరిధిని విస్తృతం చేసుకోవడానికి, ఉన్నత వ్యక్తిత్వాన్ని సంపాదించుకోవడానికి, మనిషికి ఎన్నో మార్గాలు ఉన్నాయి. వాటన్నింటిలోకెల్లా అత్యుత్తమమైనది పుస్తక పఠనం. ఆ పుస్తకాల ఆలయమైన గ్రంథాలయాలు%ా% ఆ గ్రంథాలయాల పండుగ అయిన గ్రంథాలయ 57వ వారోత్సవాలు రెడ్డిగూడెంలో గ్రంథాలయ అధికారి కొండపల్లి భాస్కర రావు ఆధ్వర్యంలో ఇంత ఘనంగా నిర్వహించడం చాలా అభినందనీయమని ఎస్సై మోహన్ రావు అభినందనలు తెలిపారు. బాలికలను ఉద్దేశించి ఎస్ఐ మాట్లాడుతూబాలికలకు అభయ చట్టం.. బాలికలు తమను తాము ఏ విధంగా రక్షించుకోవాలి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే విషయాలను తెలియచేశారు. తమను ఇబ్బంది పెట్టే ఏదైనా సరే బ్యాట్ టచ్ అవుతుందని అలాంటి వారి నుండి మనం దూరంగా ఉండాలని .. ఎవరైనా మనల్ని శారీరకంగా వేధించిన వారి నుండి తప్పించుకుని తల్లిదండ్రులకు వెంటనే చెప్పాలని సూచించారు. అవసరమైతే పోలీసు వారి సహాయాన్ని కూడా తీసుకోవాలని మనల్ని మనం రక్షించుకోవాలని ఎవరికీ భయపడి, ప్రలోభాలకు గురికాకుండా ఆత్మధైర్యంతో బాలికలు మహిళలు ఉండాలని అన్నారు. ముందు అందరూ చక్కగా చదువుకుని మన కాళ్ళ మీదే మనం నిలబడాలని అన్నారు. మహిళలకు రక్షణ కలిగించే కొన్ని రకాల చట్టాలను వివరించారు ఈవ్ టీజింగ్ చేసే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ఆపదలో ఉన్నప్పుడు, అనారోగ్యంగా ఉన్నప్పుడు ఉపయోగించవలసిన నెంబర్లను విద్యార్థులకు



తెలియజేశారు. 1098 చైల్డ్ కేర్, 100,108,104, మొదలగు నెంబర్ల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం ముఖ్య అతిథులను గ్రంథాలయ అధికారి కొండపల్లి భాస్కరరావు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మల్లాది ఆమని ,పశు వైద్యశాల అధికారి డాక్టర్ డి. తులసి, గీతాంజలి ప్రిన్సిపాల్ మల్లికార్జున్ రెడ్డి, వికాస్ కాలేజ్ ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు, హై స్కూల్ హెచ్ఎం, నారాయణ స్కూల్ హెచ్ఎం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ గౌరవ సలహాదారుడు పి.ఆంటోనీ మరియు గ్రంథాలయ అధికారి భాస్కర్ రావు ఆయా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గంలో కిరాణా షాపులకు ధీటుగా మద్యం షాపులు

- కూటమి ప్రభుత్వం సంపద సృష్టిపై దృష్టి మొదలైంది
- నాయకులకు, క్యాడర్ కి రాష్ట్ర సంపదను, ప్రజల అనారోగ్యాన్ని పంచిపెట్టడానికి కుటుంబ ప్రభుత్వం సిద్ధమైంది.
- వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్





**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో కిరాణా షాపులకు ధీటుగా మద్యం షాపులు ఏర్పాటు అయ్యాయని వైసీపీ నాయకులు పోతిన వెంకట మహేష్ ఆరోపించారు. సంపద దృష్టిలో భాగంగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం సితార సెంటర్ నుండి గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్స్ పప్పుల బజార్ వరకు కిరాణా షాపులతో సమానంగా 12 మద్యం షాపులు మరియు బార్లు వెలిశాయని బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తంచేశారు.పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి ఎలాగూ వారానికోసారొచ్చి పోతుంటారు. కనుక ఈ నియోజకవర్గ ప్రజలు ఏమైపోయినా వారి జీవితాలు ఏమైపోయినా ఇదేమి ఆయన సొంత నియోజకవర్గం కాదు కాబట్టి సాధ్యమైనంత వరకు ఎంత సంపాదించగలమనే అంశంపై దృష్టి పెట్టారనిఈ మద్యం షాపుల సంపదలో భాగంగా నిబంధనలు గాల్లో కలిపేశారని దుయ్యబట్టారు.విద్యాసంస్థలకు 100 మీటర్ల దూరంలోనే మద్యం షాపులు ఉండాలన్న నిబంధన గాలికి ఎగిరిపోయింది, దేవాలయాలకు వంద మీటర్ల దూరంలో ఉండాలన్న నిబంధన గాలి ఎగిరిపోయింది, 20వేల జనాభా కి ఒక వైన్ షాపు ఉండాలి అన్న నిబంధన అది గాలికి ఎగిరిపోయింది, జాతీయ రహదారికి 500 మీటర్ల దూరంలో ఉండాలన్న నిబంధన కూడా గాల్లో కలిసిపోయిందని పోతిన ఎద్దేవా చేశారు.ఈ వైన్ షాపులకి సమీపంలో ప్రముఖ వ్యాపార వాణిజ్య సముదాయం పప్పుల బజారు కాలేజీలు స్కూలు ప్రముఖ వ్యాపార సంస్థలు ఉన్నాయి వీటిలో ప్రధానంగా ఐరన్యార్డ్ పప్పుల బజార్ చైతన్య పబ్లిక్ స్కూల్ నారాయణ కాలేజ్ ఇలాంటి సంస్థలు ఉన్నాయి. అలాగే దేవాలయాలు కూడా ఉన్నాయి మరి నిబంధనలను పాటించకుండా యదేచ్ఛగా ఈ బార్లు బ్రాందీ షాపుల అనుమతులు ఏ విధంగా మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు.ఈ మద్యం సంపదృష్టిలో భాగంగా నియోజకవర్గంలో పార్కులు బారులయ్యాయి మొత్తం 12 బార్లు మరియు వైన్ షాపులతో సితార సెంటర్ నుండి పప్పుల బజార్ వరకు మందు ఏరులై పారుతుంది.అవకాశం వచ్చింది అధికారం వచ్చింది నాలుగు రాళ్లు వెనకేసుకుందాం అనుకుంటున్నారు. 20, 30 చోటా మోటా నాయకులు పార్టీలు మారుకుంటూ వ్యాపారాలను కాపాడుకుంటూ ప్రజలను లూటీ చేస్తున్నారని దుయ్యబట్టారు.మతాన్ని కులాన్ని అడ్డం పెట్టుకొని ప్రజల రక్తాన్ని పీల్చిపి చేసే నాయకులను రాజకీయాలకు దూరంగా పెట్టాలి. మన మతమే, మన కులమే అనుకుంటే నాశనమయ్యేది మనమే అని పోతిన వెంకట మహేష్ స్థానిక ప్రజలు హితవు పలికారు.

## 22 ,23, 24 తేదీలలో గుంటూరులో ఐఎంఏ 66వ రాష్ట్ర సదస్సు

**- ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టి .సేవ కుమార్ వెల్లడి**




**గుంటూరు టౌన్ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఈ (నెల )నవంబర్ 22 ,23, 24 తేదీలలో మూడు రోజులపాటు ఐఎంఏ 66వరాష్ట్ర సదస్సును గుంటూరు వైద్య కళాశాలలోని జింఖానా ఆడిటోరియంలో ఐఎంఏ గుంటూరు బ్రాంచ్నిర్వహిస్తున్నట్టు ,రాష్ట్ర సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ టి సేవకుమార్ బుధవారం విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర సదస్సును 16 సంవత్సరాల తర్వాత మళ్లీ గుంటూరులో నిర్వహించటం జరుగుతుందన్నారు. 2008లో డాక్టర్ ఎన్ .కిషోర్ సారథ్యంలో సదస్సును నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సదస్సుకు రాష్ట్రం నలుమూలల నుండి 1500 మందికి పైగా వైద్యులు హాజరవుతారు అన్నారు. ఈ రాష్ట్ర సదస్సులో అతిథులుగా కేంద్రగ్రామీణ అభివృద్ధి , కమ్యూనికేషన్ల మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఐఎంఏ జాతీయ అధ్యక్షులు ,డాక్టర్ ఆర్ వి అశోకన్,కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ జె. నాయక్ తదితరులు పాల్గొంటారన్నారు .మొదటిరోజు కాన్ఫరెన్స్ లో అల్ట్రా సౌండ్ స్కానింగ్, ఈసీజీ ,బి ఎల్ ఎస్ (సిపిఆర్) ఈకో కార్డియోగ్రఫీ తదితర అంశాలపై వర్క్ షాప్ జరుగుతుందన్నారు. రెండవ రోజు, మూడవ రోజు వివిధ విభాగాలకు చెందిన 70 మంది ప్రసిద్ధ వివిధ విభాగాలవైద్య నిపుణులు వివిధ ఆధునిక వైద్య విధానాలు, వ్యాధి నిర్ధారణ, చికిత్స పద్ధతులపై ప్రసంగిస్తారన్నారు. ఈ సీఎం ప్రోగ్రాం లో ప్రముఖ న్యూరాలజిస్ట్ లు,డాక్టర్ వి .రామ తారకనాథ్ , డాక్టర్ పి విజయ,ప్రముఖ కార్డియాలజిస్టులు డాక్టర్ బి. సోమరాజు, డాక్టర్ పి .రమేష్ బాబు, డాక్టర్ పి . ఎన్.ఎస్ హరిత, డాక్టర్ ఎన్. శ్రీకాంత్ ,ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అనగాని మంజుల, ఆర్థోపెడిక్ సర్జన్స్ డాక్టర్ బి. నరేందర్ రెడ్డి, డాక్టర్ జె .నరేష్ బాబు, క్యాన్సర్ స్పెషలిస్ట్ లు డాక్టర్ ఎం జి నాగ కిషోర్, డాక్టర్ దుర్గాప్రసాద్ , డాక్టర్ టీ.వీ .శివరామకృష్ణతదితర వైద్య నిపుణులు ప్రసంగిస్తారన్నారు . సమావేశంలో పాల్గొన్న ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ జి. నందకిషోర్, ఐఎంఏ పూర్వ అధ్యక్షులు డాక్టర్ ఎన్ కిషోర్ మాట్లాడారు. ఈ విలేకరుల సమావేశంలో ఐఎంఏ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వై.సుబ్బారాయుడు ,కార్యదర్శి డాక్టర్ బి. సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కేబీఎన్ కళాశాల విద్యార్థి ఎంపిక

**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 (వార్తా ప్రభ ప్రతినిధి)**ఇటీవల గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరిగిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ 19 ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థుల స్విమ్మింగ్ పోటీలలో క్బెవెన్ కళాశాల విద్యార్థి పి కిరణ్ రాష్ట్రస్థాయి అండర్ 19 పోటీలలో 100 మీటర్ల ఫ్రీ స్టైల్స్ స్విమ్మింగ్ లో బ్రాంజ్ మెడల్ సాధించి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి తెలిపారు. గుజరాత్ రాష్ట్రంలోని రాజ్ కోట్ లో త్వరలో జరుగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో అండర్ 19 స్విమ్మింగ్ విభాగంలో కిరణ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రాతినిధ్యం వహిస్తుండటం తమ విద్యాసంస్థలకు గర్వకారణమని ఎస్ కే పి వి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు తెలియజేశారు. విద్యార్థినితో పాటు ప్రోత్సహించిన కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి హేమచంద్రరావును బుధవారం కళాశాల లో జరిగిన కార్యక్రమంలో సత్కరించి అభినందించారు. ఇంటర్మీడియట్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టి విజయ్ బాబు, కళాశాల వివిధ విభాగాల అధ్యాపకులు అభినందించారు.



## జీఎస్టీ పెంపు ఆలోచన ముఖ్యమంత్రి చంద్రబాబు ఉపసంహరించుకోవాలి

- సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 : (వార్తా ప్రభ ప్రతినిధి)**జిఎస్టి పై ఒక శాతం అదనంగా పెంచుకునేందుకు అవకాశం కల్పించాలని కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ ను కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెంపు ఆలోచన వెంటనే ఉపసంహరించుకోవాలని సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే ధరల భారంతో ప్రజలు సతమతమవుతున్నారని, మళ్లీ జీఎస్టీని పెంచితే వస్తు సేవలు, ధరలు మరింత భారమయ్యే ప్రమాదం ఉందని ఆకుల శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని చిన్న , మధ్య తరహా పరిశ్రమలు తయారు చేసే వస్తువులు, సేవలు పై జిఎస్టి భారం పెంపుదల ఆర్థిక అస్తవ్యస్తతకు దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఇప్పటికే జీఎస్టీ ఎక్కువగా ఉందన్న ఆవేదన రాష్ట్ర ప్రజానీకం లో ఉందని, ఇంకా పెంచాలని భావించడం సమంజసం కాదని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రజల వాస్తవ స్థితిగతులను గమనించాలని ముఖ్యమంత్రిని కోరారు. జిఎస్టిని పెంచితే బాగుంటుందన్న ఆలోచనలను చంద్రబాబు విడనాడాలని ఆకుల శ్రీనివాస్ సూచించారు.

## కోట్లాది మంది కి అన్న ప్రధాతా మీకు కోటి వందనాలు

- శిష్ట కరణం ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్



**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని పట్నాయక్ టవర్స్ లో ఎన్టీఆర్ జిల్లా శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శి బలివాడ శివకుమార్ పట్నాయక్ స్వగృహంలో సైకిల్ స్వామి బుధవారం ఉదయం అల్పాహారం ఆరగించారు. తొలుత సైకిల్ స్వామికి పట్నాయక్ దంపతులు ఘన స్వాగతం పలికారు. శాలువాతో సత్కరించారు. ఎంతోమందికి షిరిడిలో అన్నదానం చేస్తూ సైకిల్ స్వామిగా గుర్తింపు పొందిన సైకిల్ స్వామీజీ షిరిడీలోనే కాకుండా కాశీలో అన్నదానాలు నిర్వహించడం జరుగుతుంది. అలాగే శ్రీశైలంలో కూడా అన్నదానం ప్రారంభిస్తున్నటువంటి గొప్ప వ్యక్తి కోట్లాదిమందికి అన్న ప్రధాత తమ ఇంటికి రావడం పట్ల పట్నాయక్ దంపతులు పట్టరాని ఆనందాన్ని వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల అన్నదాతా సుఖీభవ అంటూ ఆశీస్సులు అందుకొన్న సైకిల్ స్వామి కి తమ చేతులు మీదుగా అల్పాహారం ఆరగించిన అనుభూతి అనిర్వచనీయమని శివకుమార్ పట్నాయక్ అన్నారు. ఆ మహానుభావుడు (శివ స్వామి) సైకిల్ స్వామి తమవాసానికి వచ్చి తమ దంపతులను ఆశీర్వదించడం జరిగిందని బలివాడ శివకుమార్ పట్నాయక్ తెలిపారు.

## గుత్తి వారి నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న గొర్రెపాటి, దారపనేని



**కనిగిరి నవంబర్ 20 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని బాలాజీ జ్యువెలర్స్ అధినేత గుత్తి వెంకటరాజా ధర్మపత్ని బుజ్జమ్మ దంపతుల ఏకైక కుమారుడు గుత్తి అనిల్ కుమార్, కొత్తపట్నం వాస్తవ్యులు సుంకరి రాంబాబు ధర్మపత్ని అంజలి దంపతుల కుమార్తె లక్ష్మి యశస్విని ల నిశ్చితార్థ వేడుకలు ఒంగోలు పట్టణంలోని విష్ణు ప్రియ కన్వెన్షన్ హాల్ లో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థ వేడుకలలో పలువురు ప్రముఖులు గొర్రెపాటి శ్రీనివాసరావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నేపల్లి లక్ష్మీనారాయణ, ఉప్పలపాటి హరిబాబు, సి ఎస్ పురం మాజీ సింగల్ విండో అధ్యక్షులు బోయిల్ల నారాయణరెడ్డి, పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, పామూరు ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్, పోతురాజు వెంకటరత్నం, పాలపర్తి వెంకటేశ్వర్లు, గద్దె సుధాకర్ దంపతులు మేనమామ చలివేంద్రం సుబ్బారావు దంపతులు, తమ్ముడు పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య దంపతులు, ఓగూరి నరసింహారావు, వరికూటి చిరంజీవి బ్రదర్స్, గుత్తి వారి కుటుంబ సభ్యులు, సుంకరి వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# సిఎంఆర్ షాపింగ్ మాల్ ను ప్రారంభించిన కొల్లు నీలిమ.

● మాల్ వద్ద సందడి చేసిన సినీ తారలు
● వినియోగదారులతో కిక్కిరిసిన రోడ్లు





**మచిలీపట్నం నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)**గత కొన్ని దశాబ్దాలుగా వస్త్ర రంగాల్లో చెరగని ముద్ర వేసి వినియోగదారులకు నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకే అందిస్తూ వస్త్ర వ్యాపార రంగంలో నూతన అధ్యాయం మొదలుపెట్టిన సిఎంఆర్ షాపింగ్ మాల్ 137 వ బ్రాంచ్ ను మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో బుధవారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా గనుల, భూగర్భ ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ రిబ్బన్ కట్ చేసి చేసారు. సిఎంఆర్ మాల్ యాజమాన్యం వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య కొల్లు నీలిమ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆమె మొదటిగా జ్యోతి ప్రజ్వల చేసి సీఎంఆర్ యాజమాన్యం కు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బహుళ అంతస్తులలో ఉన్న పలు మోడల్స్ వస్త్రాలను తిలకించారు.సిఎంఆర్ షాపింగ్ మాల్ వస్త్రాలయంలో సినీ తారలు సందడి చేశారు. గతంలో పలు చిత్రాల్లో నటించిన నటి పాయల్ రాజ్ పుత్, ఇటీవల కాలంలో క చిత్రం ద్వారా సినీ రంగ ప్రవేశం చేసిన నైనా సారిక వస్త్రాల మాల్ వద్ద ప్రేక్షకులకు ఆటల ,పాటలతో కనువిందు చేశారు. అనంతరం షాపింగ్ మాల్ లో ఉన్న వస్త్రాలను దర్శించి మాల్ యొక్క విశిష్టతను వినియోగదారులకు వివరించారు. అనంతరం గతంలో మంగళవారం సినిమాతో సినీ రంగాల్లో ప్రేక్షకుల పై చెరగని ముద్ర వేసుకున్న పాయల్ రాజ్ పుత్ మీడియాతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు తక్కువ ధరలకే నాణ్యమైన వస్త్రాలను కొనుగోలు చేయవచ్చని అన్నారు. మహిళలకు, యువతులకు వారికి నచ్చిన మోడల్స్ ను సీఎంఆర్ లో షాపింగ్ చేసుకునే అవకాశం మచిలీపట్నం లో కల్పించినందుకు మాల్ ప్రారంభోత్సవానికి తనకు అవకాశం ఇచ్చినందుకు సీఎంఆర్ యాజమాన్యం కి కృతజ్ఞతలు తెలియజేశారు.క సినిమా కథానాయకిగా వ్యవహరించిన నైన సారిక మాట్లాడుతూ సిఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం షాపింగ్ ప్రారంభత్సవానికి ఆహ్వానించబడినందుకు తనకు ఎంతో ఆనందంగా ఉందని రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి మాల్స్ ను మరిన్ని ప్రారంభించాలని ఆశిస్తున్నాను అన్నారు. మహిళలకు చిన్న పిల్లలకు నాణ్యమైన వస్త్రాలను అతి తక్కువ ధరలు లభిస్తాయని వినియోగదారులకు అందించే వస్త్రాలపై సీఎంఆర్ యాజమాన్యం ఎటువంటి రాజీ పడదని అన్నారు. సినీ హీరోయిన్లను చూసేందుకు జనం తో మాల్ కిక్కిరిసింది. ఆ, పాటలతో ప్రేక్షకులను వినోదం కలిగించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, కొనకళ్ళ జగన్నాధ రావు (బుల్లయ), జనసేన పార్టీ మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకృష్ణ, బిజెపి పార్టీ నాయకులు సోడిశెట్టి బాలాజీ, పంతం గజేంద్ర, మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ చిటికెన నాగేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**చేజర్ల నవంబరు 20 (వార్తాప్రభ)** చేజర్ల గ్రామ టౌన్ లోని గ్రంథాలయం నందు ఈ నెల 14 నుండి 20 వరకు జరిగిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సభకు ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రావి పెంచల్ రెడ్డి చేజర్ల మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పువ్వాడ శ్రీనివాసరావు మరియు ఆరో వార్డ్ మెంబర్ కే సిహెచ్ బాబు గ్రంథాలయ ఇన్చార్జ్ కల్పనా మరియు గ్రంథాలయ సహాయకులు దేవత సుబ్బారావు పాల్గొని వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థినులకు బహుమతులు ప్రధానం చేసినారు విద్యార్థి విద్యార్థులకు మరియు గ్రామ ప్రజలకు గ్రంథాలయం యొక్క విశిష్టత దాని యొక్క ఆవశ్యకత గురించి ప్రధానంగా రావి పెంచల్ రెడ్డి గారు ప్రజలందరికీ అర్థమయ్యేలా వివరించినారు.ఈ కార్యక్రమంలో అమరా జనార్దన్ రావు అమర్తలూరు ప్రభాకర్ రావు దేవతి హజరత్తయ్య లక్ష్మణ హరికృష్ణ మాదాల జనార్ధన్ నాయుడు బొగ్గవరపు సుధాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రెవిన్యూ గ్రామముల విభజనకై గ్రామసభ

**చేజర్ల నవంబరు 20 (వార్తాప్రభ)** శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా చేజర్ల మండలం లోని కోటితీర్థం రెవెన్యూ గ్రామమును తూర్పు కంభంపాడు మరియు కోటితీర్థం రెవిన్యూ గ్రామములుగా విభజించవల సిందిగా వచ్చిన దరఖాస్తుపై అభ్యంతరాల స్వీకరణకై 22-11-2024 న ఉదయం 11:00 గంటలకు కోటితీర్థం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు గ్రామసభ నిర్వహించబడునని చేజర్ల మండల ఇన్చార్జి తహశీల్దారు ఆర్ మస్తానయ్య పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగినది.కోటితీర్థం మరియు తూర్పుకంభంపాడు గ్రామాల ప్రజలు పై విషయమై అభ్యంతరాలు ఉన్న యెడల సదరు గ్రామసభ నందు పాల్గొని తెలుపుకొనవలసినదిగా తెలియచేస్తున్నామని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విచిత్ర వేషధారణలో ఏలూరి వరలక్ష్మి ప్రతిభ..





**విజయవాడ నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిన్నారులకు పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు సంబంధించి బుధవారం విజయవాడలోని ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు.ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించారు. ఈ వారం రోజులపాటు విద్యార్థినీ, విద్యార్థులకు డ్రాయింగ్, విచిత్ర వేషధారణ, కథ చెప్పటం, చదరంగం, వ్యాసరచన, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, వ్యక్తృత్వం, క్యారమ్స్, దేశభక్తి గేయాలు తదితర అంశాల్లో విభాగాల వారీగా పోటీలు నిర్వహించారు. వీరికి వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.ఈ పోటీల్లో భాగంగా విచిత్ర వేషధారణలో శ్రీ బస్వా అప్పలస్వామి నగరపాలక ప్రాథమిక పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థిని ఏలూరి వరలక్ష్మి విశేష ప్రతిభ కనబరిచి నిర్వాహకుల నుంచి కన్సోలేషన్ బహుమతి అందుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని వరలక్ష్మి మాట్లాడుతూ.. తన ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఈ బహుమతి అందుకోవడం జరిగిందని సంతోషం వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రీమ్ టీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుడమేరు వరద ప్రభావిత ప్రాంత విద్యార్థులకు కిట్లు పంపిణీ



**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని విద్యధరా పురం లో ఉన్న జి ఎన్ ఆర్ ఎమ్ సి హై స్కూల్ లో చదువుతున్న వరద ప్రభావిత ప్రాంతంలోని పిల్లలకు డ్రీమ్ టీమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం బ్యాగ్, పుస్తకాలు,పెన్ పెన్సిల్ కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన అగ్ని కుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపా రావు పిల్లలు మంచి నడవడిక తో చదువు కుని ఉన్నత శిఖరాలని అధిరోహించాలని, తోటి వారికీ సహాయం చేయాలన్నారు.డి ఈ ఓమాట్లాడుతు పిల్లలకు సహాయం చేసిన డ్రీమ్ టీమ్ సభ్యులు సుమన్, ఆజయ్, సభ్యులు అందరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ 42 వ,డివిజన్ అధ్యక్షురాలుతిరుపతి అనూష మాట్లాడుతు ఈ రోజులలో అందరు సంపాదించటం తప్ప ఇతరులకు సహాయం చేసే వ్యక్తులు తగ్గిపోయారు, వరద ప్రభవిత ప్రాంతాలలోని పిల్లలకు మీరు చేస్తున్న సహాయం చాలా మంచి కార్యక్రమం, అలాగే పిల్లలు అందరు బాగా చదుకోవాలి, ఈ రోజులలో ఇతరులు అన్ని దోసుకో గలరు కానీ,మీ విద్య ని ఎవరు దోచుకోలేరు. గనుక మంచిగా చదివి మీ జ్ఞానినీతో మన దేశ నికి మంచి జరగాలని ఆశిస్తూన్నా అన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై ముగిసిన శిక్షణా సదస్సు



**హనుమాన్ జంక్షన్, నవంబర్ 20(వార్తాప్రభ)**రెండు రోజులు జరిగిన రైతు సాధికార సంస్థ ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం బాపులపాడు మండల సమైక్య ఇ సి సభ్యులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ సదస్సు లో రైతు సాధికార సంస్థ , కృష్ణా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ కె. పార్థసారధి ప్రకృతి వ్యవసాయం అనుసరించడం వల్ల ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయని, స్వయం సహాయ సంఘాల సభ్యులు దీనిని ఉపయోగించుకుని ఆవిష్కరణలు చేసి లాభాలు పొందాలని సూచించారు. అలాగే ఆరోగ్యవంతమైన జీవితాన్ని కూడా గడపవచ్చు అన్నారు.అదనపు జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నాగ మల్లేశ్వరి ప్రయోజనాలను వివరిస్తూ పంట దిగుబడి పెరుగుదల, వ్యవసాయ ఆర్థిక మెరుగుదల,బొటానికల్ ఎక్స్ట్రాక్ట్లతో పంట నిర్వహణ,జీవామృతం వంటి బయో స్టిమ్యులెంట్స్ ఉపయోగం గురించి మండల సమైక్య సభ్యులకు వివరించారు.మండల సమైక్య సభ్యులు స్థిరమైన, ఆరోగ్యకరమైన వ్యవసాయ పద్ధతులను అవలంబించడంలో ఈ శిక్షణ సహాయపడుతుందని తెలిపారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు మొదట ప్రకృతి వ్యవసాయం పద్ధతులను ప్రారంభించడం, వారి కుటుంబాలను ప్రోత్సహించడం మరియు వాటిని కొత్త ఆలోచనలతో మార్కెటింగ్ చేయడం ద్వారా వ్యాపార విధానంలో ఈ ఉత్పత్తులను తయారు చేసి తద్వారా మరింత లాభాలు పొందవచ్చు అన్నారు. ఏరియా కోఆర్డినేటర్ నాయక్ పూర్వ ఉత్పత్తుల నాణ్యతను ప్రశంసిస్తూ, ప్రస్తుతం లభ్యమయ్యే ఉత్పత్తులు రసాయనాలతో కలుషితమై, ఆరోగ్య సమస్యలకు దారితీస్తున్నాయని చెప్పారు. మండల సమైక్య సభ్యులు రసాయనిక ఎరువులు లేని వ్యవసాయాన్ని అవలంబించి, ఆరోగ్యాన్నీ, భూమినీ కాపాడుకోవాలని కోరారు. ఖర్చుతో కూడినవి రసాయనలతో పంటలు వేసుకుని మనం ఆరోగ్యాలు పాడుచేసుకున్నాం కానీ ఎప్పుడూ ప్రకృతి వ్యవసాయం ఖర్చులేని వ్యవసాయం మరియు ఆరోగ్యకరమైనదని తెలుసుకున్నాం కాబట్టి మనం మన ఆరోగ్యాలను కాపాడుకుందాం. పోలం లేని వాళ్ళు ఇంట్లో ఉన్నా పెరటిలో మొదలు పెట్టి ఆరోగ్యలను కాపాడుకోవచ్చు అని ట్రైనింగ్ పూర్తి చేసుకున్న మండల సమైక్య ఇ సి సభ్యులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో ప్రకృతి వ్యవసాయ అసోసియేట్ గోళ్ళ హర్షవర్ధన్ రావు మండల్ టీమ్ లీడ్, తదితరులు పాల్గొన్నారు

## గ్రంధాలయాలు జ్ఞానబండా గారాలు

### -కార్పొరేటర్ శర్వాణి మూర్తి





**విజయవాడ,నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చిత్తరంజన్ గ్రేడ్ 2 శాఖ గ్రంథాలయం సత్యనారాయణ పురం ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించబడుచున్న వారోత్సవాలు బుధవారం తో ముగిసాయి. ఈ సందర్భంగా 33 వ, డివిజన్ కార్పొరేటర్ శర్వాణి మూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు జ్ఞాన భాండాగారాలు అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఈ పోటీలు ఉపయోగపడతాయి అన్నారు .శారద జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో సరైన మిత్రుడు ఎంత ముఖ్యమో విద్యార్థి జీవితంలో సరైన పుస్తకం కూడా అంతే ముఖ్యం అన్నారు .గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయం ఒక సజీవ సంస్థ అని , పార్వరి వృక్షం లాగా ఎప్పుడూ పెరుగుతూ ఉంటుందని అన్నారు. అందుకే ఈ జ్ఞాన వృక్షాన్ని ప్రతి విద్యార్థి ఉపయోగించు కోవాలి అన్నారు.రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి పుస్తక పట్టణం యొక్క ప్రాముఖ్యత గురించి వివరించారు. గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ , దేశభక్తి గీతాలు లెమన్ అండ్ స్పూన్ , జానపద గీతాలు నృత్య పోటీలు, తదితర పోటీలు నిర్వహించి బడినవి అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు కార్పొరేటర్ శర్వాణి మూర్తి, ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ , ప్రశాంతి స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు షర్మిల, రిటైర్డ్ లెక్చరర్ బి. సావిత్రి, రిటైర్డ్ సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆర్ శ్రీనివాసులు విద్యావేత్త బి.వినోద్ కుమార్ తదితరుల చేతుల మీదగా 100 మంది విద్యార్థులకు బహుమతులు మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది రికార్డు అసిస్టెంట్ కేకే ప్రణీత విద్యార్థులు పేరెంట్స్ తదితరులు పాల్గొనడమైనది. చివరిగా విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టడమైనది. పైన ఉహరించిన విధంగా 57వ, జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించ బడినది. గ్రంథాలయ అధికారి పి. సంపత్ కుమార్ వందన సమర్పణతో సభ ముగిసినది.

## డిసెంబర్ 15 వరకు బ్రూసెల్లోసిస్ టీకా కార్యక్రమం



**విజయవాడ, నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** ఆడ పశువుల్లో గర్భస్రావానికి, మగ పశువుల్లో కీళ్ల వాపులు, వంధ్యత్వానికి కారణమయ్యే బ్రూసెల్లోసిస్ వ్యాధి నియంత్రణకు డిసెంబర్ 15 వరకు బ్రూసెల్లోసిస్ టీకా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ కార్యాలయంలో బుధవారం ఇన్ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా.. పశు సంవర్ధక శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. పశువుల నుంచి మనుషులకు సోకే గుణం కూడా ఈ వ్యాధికి ఉందని.. పశు వ్యాధుల నియంత్రణ కార్యక్రమం ద్వారా 4 - 8 నెలల వయసు ఆడ దూడలకు టీకా వేయడం జరుగుతుందని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.హనుమంతరావు వివరించారు. ఒకసారి టీకా వేస్తే జీవితంలో మరెప్పుడూ వ్యాధి రాదని పేర్కొన్నారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డివిజనల్ డిప్యూటీ డైరెక్టర్ డా. గోపీచంద్, సీడీవో వెంకటేశ్వరరావు, డా. మనోజ్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం మహా గొప్పదానం

### పి ఎస్ ఆర్ సి ఎమ్ ఆర్ కళాశాల కార్యదర్శి చిట్టా అమర్ సుధీర్




**విజయవాడ పశ్చిమ, నవంబర్ 20 :- (వార్తా ప్రభ ప్రతినిధి)**రక్తదానం మహా గొప్పదానమని పొట్టిశ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి చిట్టా అమర్సుధీర్ అన్నారు. ఆ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శిబిరాన్ని చిట్టా అమర్సుధీర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రక్తదానంతో మరో వ్యక్తి ప్రాణాన్ని కాపాడవచ్చున్నారు. విద్యార్థులు రక్తదానం చేయటానికి సర్వత్రా ముందుకు రావటం అభినందనీయమన్నారు. ఇదే స్పూర్తితో చుట్టు ఉన్న విద్యార్థులను సైతం రక్తదానానికి ప్రొత్సాహించాలని సూచించారు. ఎంబీఏ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఎం సాయి అత్యధికంగా రక్తదానం చేయటం అభినందనీయమన్నారు. కార్యక్రమాన్ని యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ శ్రీకాంత్రెడ్డి నిర్వహించగా కళాశాల కోశాధికారి కాజా రాఘవయ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ పీ శరవణకుమార్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఏ పతంజలిశాస్త్రి, డాక్టర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీ రజక వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ సి సావిత్రి ప్రమాణ స్వీకారం

● సావిత్రి ని అభినందించిన ఓ బి సి మోర్చా నాయకులు





**విజయవాడ పశ్చిమ నవంబర్ 20 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ స్టేట్ బిసి భవన్ లో బుధవారం ఆంధ్రప్రదేశ్ రజక వెల్ఫేర్ , కార్పొరేషన్ చైర్మన్ సి.సావిత్రి ప్రమాణ స్వీకార మహోత్సవం అభిమానులు, ఆత్మీయుల మధ్య ఘనంగా జరిగింది. రాష్ట్ర ఓబిసి మోర్చా అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారికి అభినందనలు తెలియజేసి శాలువా, బొకే అందచేసి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల నాగేంద్ర కుమార్ యాదవ్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు కురగంటి సతీష్ , రాష్ట్ర కోశాధికారి బలివాడ శివకుమార్ పట్నాయక్ , ఓబీసీ మోర్చా గుంటూరు జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి రామకృష్ణ , రాష్ట్ర సంచార అర్ధసంచారజాతుల కన్వీనర్ అరబోలు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## కొండపల్లి మున్సిపాలిటీ సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే



**ఇబ్రహీంపట్నం నవంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి):**-కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని పలు సమస్యలపై మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాద్ తన స్వరాన్ని వినిపించారు. ఏపీ అసెంబ్లీలో జీరో అవర్ లో ఆయన మాట్లాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు పొంగూరు నారాయణకు అసెంబ్లీలో కొండపల్లి మున్సిపాలిటీలోని పలు సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.శాసనసభ్యులు కృష్ణప్రసాద్ మాట్లాడుతూమైలవరం నియోజకవర్గంలో ఉన్న ఒకే ఒక మున్సిపాలిటీ కొండపల్లి మున్సిపాలిటీ అని, 2020 డిసెంబర్లో మున్సిపాలిటీని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.కొండపల్లి మున్సిపాలిటీలో నివసిస్తున్న ప్రజల సంఖ్యకు అనుగుణంగా, వారికి సేవలు అందించడానికి, వివిధ విభాగాల్లో పని చేయడానికి ఉద్యోగస్తులు, పారిశుద్ధ్య సిబ్బంది లేరన్నారు. కొండపల్లి మున్సిపాలిటీకి నిధుల కొరత కూడా ఉందన్నారు. దీని కారణంగా రకరకాల సమస్యలు ఉత్పన్నమవుతున్నట్లు పేర్కొన్నారు.అలాగే కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నిక కూడా కోర్టు వివాదాల కారణంగా నిలిచిపోయిందన్నారు. కోర్టు వివాదాలు కూడా ముగిసిపోయి ఇప్పటికి నాలుగు నెలల సమయం గడిచిందన్నారు. తక్షణమే ఎన్నికలు నిర్వహించి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తే పరిపాలన సౌలభ్యం కలుగుతుందన్నారు.కొండపల్లి మున్సిపాలిటీలో రూ.55 కోట్లతో ఇంటింటికీ నీటికుళాయి కూడా అమృత్ పథకం కింద గత ప్రభుత్వంలో టెండర్లు పిలిచి, తర్వాత రద్దు చేశారన్నారు. దయచేసి కొండపల్లి మున్సిపాలిటీలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చడం కోసం తక్షణమే మళ్ళీ టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## శాస్త్రవేత్తల సలహాల మేరకు సాగు చేయండి

**పిచ్చాటూరు:నవంబర్ 20(వార్తా ప్రభ ప్రతినిధి)** మండలం కరూరు అదవి కోడియంబేడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది అనే కార్యక్రమం నిర్వహించారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు శ్రీనివాసులు మాట్లాడుతూ రైతులు శాస్త్రవేత్తల సలహాల మేరకు నూతన వంగడాలను సాగు చేయటం ద్వారా తక్కువ సాగు ఖర్చుతో మంచి దిగుబడులు పొందవచ్చని తెలిపారు.

# రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని వక్ఫ్ బోర్డు ప్రకటించడం ప్రభుత్వ అనాలోచిత చర్య

## - మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి



**మల్కాజిగిరి నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** మౌలాలి డివిజన్ పరిధిలోని ఐదు కాలనీలు పి.బి. సూర్య నగర్, రాక్ హిల్స్ కాలనీ , హరిజన బస్తీ శఫీ నగర్, సాదుల్లా నగర్, సుభాష్ నగర్ బస్తీల ప్రజల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర రెడ్డి పర్యటించారు. వక్ఫ్ బోర్డు రిజిస్ట్రేషన్ల నిలిపివేత కోరుతూ చేసిన ప్రకటనతో భయాందోళనకు గురైన ప్రజలకు నేనున్నానని ఎమ్మెల్యే భరిసానచ్చారు. దాదాపు ముప్పై ఏళ్ల క్రితం ఏర్పాటైన కాలనీలు, బస్తీల నుండి అన్ని రకాల పన్నులు వసూలు చేస్తూ,పర్మిషన్లు ఇస్తూ ప్రభుత్వాలు అన్ని సౌకర్యాలు సి.సి.రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిదీపాలు కరెంట్ మీటర్లు వంటి ప్రభుత్వ పరమైన సౌకర్యాలు కల్పించారు. ఇప్పుడు హఠాత్తుగా రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలని వక్ఫ్ బోర్డు ప్రకటించడం ప్రభుత్వ అనాలోచిత చర్య అని, దీని పై అవసరమైతే ప్రజల పక్షాన నిలబడి సుప్రీం కోర్టుకు వెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తామని, అన్నారు. న్యాయపరమైన పోరాటానికి ఒక్క పైసా కూడా ప్రజలు ఖర్చు చేయవద్దని, మొత్తం ఖర్చు ఎంతైనా తానే భరిస్తామని ఎమ్మెల్యే అన్నారు. చిత్తశుద్ధి తో ప్రజల కంటే తానే ముందుండి పోరాటం చేస్తున్న ఎమ్మెల్యే ఉండడం మా అదృష్టమని, ఎమ్మెల్యే తో మాట్లాడిన తరవాత మాకు చాలా ధైర్యం వచ్చిందని, ఏ ఒక్క నాయకుడు కూడా వక్ఫ్ బోర్డు సమస్యపై స్పందించలేదని ప్రజలు అంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో 5 కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. బి.ఆర్.ఎస్ నాయకులు అమీఱుద్దీన్, భాగ్యానంద్ రావు, ఉస్మాన్, వంశీ,ఇబ్రహీం సంతోష్ నాయుడు, పల్లపు సందీప్ తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా 71వ అఖిలభారత వారోత్సవాలు

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, మరియు గౌరవ అధ్యక్షులు ఎస్. మహేందర్ యాదవ్, బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్/భీమారం,నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** భీమారం మండలం, కాజిపల్లి గ్రామంలో 71వ అఖిలభారత సహకార వారోత్సవాలు తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ అధ్యక్షతన జరిగింది, ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ సహకార సంఘాలు హక్కుల సాధనకు ప్రామాణికాలు అని అన్నారు. సహకార సంఘాలు సంఘటితమై అభివృద్ధి దిశగా పయనించాలని అన్నారు. జిల్లా



సహకార అధికారి బి సంజీవరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం గౌరవ అధ్యక్షులు సందన వేణి మహేంద్ర నాథ్ యాదవ్ లు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యం ఉచితంగా ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర గౌరవ సలహాదారులు భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ సహకార సంఘాలు సంఘటితమై సంఘంలోని సభ్యులందరూ అభివృద్ధి దిశగా నడవాలని ప్రభుత్వాలు గొర్రెలు మేకలు ఆవులు బర్రెలు సబ్సిడీ ద్వారా సంఘాల బంధించి ప్రమాదం శాతం పశువులు మరణిస్తే వాటికి ప్రభుత్వాలు నష్టపరిహారము చెల్లించాలని వాళ్లని అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. సంఘ సభ్యులు ఐక్యమత్యమే మహాబలం ఐక్యమత్యంతో విద్య ఉద్యోగ రాజకీయ రంగాల్లో ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి అని అన్నారు. అప్పుడే వెనుకబడిన వర్గాలు అభివృద్ధి జరుగుతుంది అని అన్నారు. వన్ హాస్పిటల్ ఎండి డాక్టర్ మర్రి మహేష్ రెడ్డి లు హాజరై ఏడు రంగుల జెండా ఎగరవేసి సహకార గీతం లో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో దుప్పట్లు చీరలు అవార్డ్స్ సర్టిఫికెట్లు అందజేశారు. సహకార సంఘాల బలోపేతం చేసిన సొసైటీ అధ్యక్షులకు అవార్డ్స్ ప్రశంస పత్రాలు మరియు బతుకమ్మ మహిళలకు చీరల పంపిణీ, మరియు అవార్డ్స్ వృద్ధులకు బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారు బత్తుల శ్రీనివాస్ యాదవ్, అందెల కుమార్ యాదవ్, అక్కల మధుకర్ యాదవ్, భీమారం మండల నాయకులు కట్కూరి ప్రకాశ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూక్య, తిరుమల, లక్ష్మణ్, పున్నం సంఘం నాయకులు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మండే మల్లేష్ యాదవ్, మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్, గాదన వేణి మహేష్ యాదవ్, పల్లంలో సదానందం యాదవ్, గట్టు మహేష్ యాదవ్, సత్తన్న యాదవ్, కాటవీన మహేష్ యాదవ్, కనగంటి సంపత్ యాదవ్, చిర్రం పోచన్న, కొమ్ము రాజశేఖర యాదవ్, మహేందర్ యాదవ్, అన్న మల్లేష్, ముదిగిరి కొమురయ్య, గట్టన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు విద్యార్థులను గ్రంథాలయాలకు అలవాటు చేయాలి

## -కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి



**విజయవాడ,నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** ఠాగూర్ స్మారక గ్రంథాలయం లో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ క్రమం తప్పకుండా గ్రంథాలయాన్ని సందర్శించి పుస్తకాలను క్రమం తప్పకుండా చదివితే ఉన్నత స్థానాలు అధిరోహిస్తారని తల్లిదండ్రులు



కూడా పిల్లల్ని గ్రంథాలయాలకి అలవాటు చేయాలని పిల్లల భవిష్యత్తుకి బంగారు బాట వేయాలని కోరారు మరో అతిథి జీవి పూర్ణచంద్ మాట్లాడుతూ నేటి ఆధునిక కాలంలో విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి ఇక్కడ ఉన్న అనేక పుస్తకాలను చదివి జ్ఞానాన్ని సంపాదించాలని కోరారు కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వేములపల్లి రవికుమార్ మాట్లాడుతూ 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో వారం రోజులు పాటు విద్యార్థిని విద్యార్థులకు జరిగిన వివిధ కార్యక్రమాలలో గెలుపొందిన అభ్యర్థులకు అభినందనలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం గ్రంథాలయాలలో జరుగు కార్యక్రమాలలో పాల్గొనాలని కోరారు విజయవాడ ఆర్ట్స్ సొసైటీ అధ్యక్షులు కొలుసు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నిర్వహించిన డ్రాయింగ్ కాంపిటీషన్స్ నకు ఎంతోమంది విద్యార్థులు పాల్గొన్నారు వారిలో విజేతలకు ఈరోజు బహుమతి ప్రధానం జరుగుతుందని అన్నారు ఠాగూర్ గ్రంథాలయ అధికారిని కె రమాదేవి మాట్లాడుతూ పాల్గొన్న అన్ని స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు అతిథులచే బహుమతి ప్రధాన కార్యక్రమం నకు విచ్చేసిన అతిథులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ సిబ్బంది శ్రీమతి రై ధనలక్ష్మి, రమేష్, రాంబాబు, ఈ కుమార్, ఫణి పాల్గొన్నారు.

# డీజిల్ పైప్ లీక్ తో ఒరిగిన భవనం కూల్చివేత పనులు నిలిపివేత

## ● మాకు న్యాయం చేయండి. ● భవన యజమానురాలు ఆవేదన



**శేరిలింగంపల్లి,నవంబర్ 20 (వార్తాప్రభ):** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని గచ్చిబౌలి డివిజన్ లో ఒరిగిన భవనం కూల్చివేత పనులు నిలిచిపోయాయి.హైడ్రాలిక్ యంత్రం డీజిల్ పైపు లీకేజి కావడంతో అధికారులు కూల్చివేత పనులను ఆపివేసారు.ప్రస్తుతం హైడ్రాలిక్ యంత్రం డీజిల్ పైపుకు సిబ్బంది మరమ్మతులు చేస్తున్నారు.గచ్చిబౌలి సిద్దిక్ నగర్ లో 5 అంతస్తుల భవనం మంగళవారం ఓవైపునకు ఒరిగింది.ఈ భవనాన్ని కూల్చి వేసేందుకు అధికారులు రంగం సిద్ధం చేశారు.నిన్న రాత్రి 8:10 నిమిషాలకు పెద్ద శబ్దంతో 60 గజాల స్థలంలో ఒరిగింది. సరైన నిర్మాణ ప్రమాణాలు పాటించకుండా ఇంటి నిర్మాణం కోసం పక్కకే 150 గజాల స్థలంలో పిల్లర్ ఫూట్టింగ్ కోసం పెద్ద గుంత తవ్వడంతో ఈ భవనం వంగినట్లు స్థానికులు చెబుతున్నారు.కూల్చివేసేందుకు సిద్ధమైన భవనం 60 గజాల స్థలంలో ఉంది.హైడ్రా అధికారులు హైడ్రాలిక్ యంత్రంతో కూల్చి వేసేందుకు సిద్ధమైయ్యారు.కుంగిన భవనం చుట్టు పక్కల ఉన్న ఇళ్ళల్లోని నివాసితులకు ఖాళీ చేయించారు .జిహెచ్ఎంసి,డిఆర్ఎఫ్,ట్రాఫిక్,విద్యుత్,అంబులెన్స్,లా అండ్ ఆర్డర్ పోలీసులు ఘటనా స్థలంలో పరిస్థితులను పర్యవేక్షిస్తూ.. అప్రమత్తంగా ఉన్నారు.కాగా.. 5 అంతస్తుల భవనం యజమాని స్వప్న మాట్లాడుతూ..రెండు సంవత్సరాల క్రితం భవనం నిర్మించినట్లు తెలిపారు.“50 గజాల స్థలంలో జీ ప్లస్ ఫోర్ మొత్తం ఐదు అంతస్తులు భవనం నిర్మించామని, 15 రోజుల నుంచి మా భవనం పక్కనే ఖాళీ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం పనులు జరుగుతున్నాయి.మా ఊరు మిర్యాలగూడ మా ఆయన కారు డ్రైవర్,మాకు ఇద్దరు పిల్లలు.మాకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా మా భవనం పక్కనే ఉన్న స్థలం యజమాని గుంతలు తవ్వాడు.ఆ గుంతలు తొవ్వుతున్న క్రమంలో మా పిల్లర్స్ డ్యామేజ్ అయ్యాయి.దాని కారణంగా మా భవనం ఓవైపు ఒరిగింది. మా ఊర్లో ఉన్న భూములు అమ్ముకొని మాదాపూర్ లో ఇల్లు కట్టుకుని ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారులు మా భవనం కూల్చేందుకు మేము ఒప్పుకున్నాం.మా భవనం ప్రతి ఫ్లోర్ లో 6 రూంలు ఉన్నాయి.మొత్తం 20 మంది ఉంటున్నారు.ఇప్పుడు మా భవనం కులుస్తే మా పరిస్థితి ఏంటి? మాకు మా పిల్లలకు ఈ భవనమే ఆధారం.మాకు న్యాయం జరగాలి.కాళీ స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టిన స్థలం యజమానితో నష్ట పరిహారం కట్టించాలని ఓనర్ స్వప్న డిమాండ్ చేశారు.

# కేటీఆర్ ను కలిసిన టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు



**హైదరాబాద్, నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి):** టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయుడు శ్రీ వెంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలను కేటీఆర్ అందజేశారు. తనను కలిసేందుకు వచ్చిన నాయుడును కేటీఆర్ శాలువా కప్పి సత్కరించి శ్రీ వెంకటేశ్వర స్వామి జ్ఞాపికను అందజేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించినందుకు బీఆర్ నాయుడుకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తిరుమలకు వచ్చే తెలంగాణ భక్తుల దర్శనానికి ఇక్కడి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇచ్చే లేఖలను పరిగణలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా బీఆర్ నాయుడుకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అలాగే కరీంనగర్ లో ఒకచోట, సిరిసిల్ల రెండు చోట్ల గతంలో శంకుస్థాపన చేసిన టీటీడీ దేవాలయాల నిర్మాణాలు శరవేగంగా పూర్తి అయ్యేలా సహకరించాలని కోరారు. తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో ప్రసిద్ధి చెందిన ఆలయాలు ఉన్నాయని వాటి అభివృద్ధికి టిటీడీ తరఫున తోడ్పాటు అందించాలని కోరారు. కేటీఆర్ చేసిన విజ్ఞప్తుల పట్ల బీఆర్ నాయుడు సానుకూలంగా స్పందించారు. టీటీడీ తరఫున తెలంగాణ భక్తుల దర్శనాల విషయంలో, అలాగే ఆలయాల నిర్మాణం, అభివృద్ధి విషయంలో తప్పకుండా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బీఆర్ నాయుడు హామీ ఇచ్చారు. టీటీడీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టాక తన పాలక వర్గం తొలి సమావేశంలోనే బీ.ఆర్.నాయుడు పలు కీలక నిర్ణయాలను తీసుకుని అందరి దృష్టిని ఆకర్షించారు. టీటీడీ నుంచి అన్యమత ఉద్యోగులను బదిలీ చేయడం, లేదా వీఆర్ఎస్ కల్పించాలని నిర్ణయించడంతో పాటు శ్రీవాణి ట్రస్టు రద్దు, తిరుపతిలోని శ్రీనివాస సేతును గరుడ వారధిగా పేరు మార్చడానికి నిర్ణయించడం, నిత్య అన్న ప్రసాద భవనం మెనూలో అదనంగా మరొక పదార్థాన్ని చేర్చడం వంటి కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

# ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం-ఆర్. డి. ఓ. మాధవి



**తిరువూరు, నవంబర్ -20,(వార్త ప్రభ ):::** యన్.టి.ఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ వారి ఆదేశముల ననుసరించి....తిరువూరు డివిజన్ లోని అన్నీ మండలము లలో ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది. విస్సన్నపేట మండలం లో 9 రైతు సేవ కేంద్రములలో గాను అన్నింటిలో ధాన్యము కొనుగోలు కేంద్రము లు ప్రారంభించడమైనది, తిరువూరు మండలం లో 17 రైతు సేవ కేంద్రములలో 9 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రము లు ప్రారంభించడమైనది, ఏ కొండూరు మండలం లో మొత్తం 12 రైతు సేవ కేంద్రములలో 4 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది. గంపలగూడెం మండలం నందు మొత్తం 11 రైతు సేవ కేంద్రములలో 2 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది, రెడ్డిగూడెం మండలం లో మొత్తం 9 రైతు సేవ కేంద్రములలో 3 చోట్ల ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించడమైనది. తిరువూరు డివిజన్ లోని మొత్తం 27 రైతు సేవ కేంద్రములలో ధాన్యము కొనుగోలు కేంద్రములు ప్రారంభించియున్నాము మరియు 2,184.520 మెట్రిక్ టన్నుల ధాన్యము రైతుల వద్ద కొనుగోలు చేయడమైనది. ఇందు నిమిత్తం మొత్తం రూ 5.01 కోట్లలో రైతులకు ఇప్పటికే రూ 4.28 కోట్లు చెల్లించడమైనది. మిగిలిన 0.73 కోట్లు కూడా చెల్లించు నిమిత్తం సిద్దంగా ఉన్నవి. రైతుల కొరకు ఇప్పటివరకు 2,58,853 గన్ని బ్యాగ్స్ అందచేయడమైనది, కాంట్రాక్టర్ ద్వారా జిల్లాలో 54 వాహనములు రిజిస్టర్ కాబడియున్నవి, రైతుల వద్ద 6 వాహనములు రిజిస్టర్ కాబడియున్నవి, ప్రైవేట్ వాహనములు 13 మొత్తం 73 వాహనములు రిజిస్టర్ కాబడియున్నది. ఓపెన్ మార్కెట్ నందు రైస్ మిల్లర్స్ 7.50 కోట్ల రూపాయలకు బ్యాంక్ గ్యారంటీ కల్పించడమైనది.( 4 రైస్ మిల్స్ కు 4 సమర్పించియున్నారు). ఓపెన్ మార్కెట్ సెల్ ఎంట్రీ నందు రెడ్డిగూడెం మండలం నందు 40 రైతులకు 3444 గన్ని బ్యాగ్స్ , 1377 క్వింటాళ్ళు సగటు అమ్మకం 2334.85, క్వింటాళ్ళు విస్తీర్ణం 47.4. లలో కొనుగోలు జరిగియున్నది. తిరువూరు మండలం నందు 91 రైతులకు 11108 గన్ని బ్యాగ్స్ , 4443 క్వింటాళ్ళు సగటు అమ్మకం 2342.78, క్వింటాళ్ళు విస్తీర్ణం 153.54. లలో కొనుగోలు జరిగియున్నది. విస్సన్నపేట మండలం నందు 15 రైతులకు 1336 గన్ని బ్యాగ్స్ , 535 క్వింటాళ్ళు సగటు అమ్మకం 2391.36, క్వింటాళ్ళు విస్తీర్ణం 47.4. లలో కొనుగోలు జరిగియున్నది. గంపలగూడెం మండలం నందు 51 రైతులకు 3745గన్ని బ్యాగ్స్ , 1498 క్వింటాళ్ళు సగటు అమ్మకం 2338.31, క్వింటాళ్ళు విస్తీర్ణం 51.74. లలో కొనుగోలు జరిగియున్నది. ఏ.కొండూరు మండలం నందు 7 రైతులకు 1045 గన్ని బ్యాగ్స్ , 418 క్వింటాళ్ళు సగటు అమ్మకం 4663.33, క్వింటాళ్ళు విస్తీర్ణం 14.49 లలో కొనుగోలు జరిగియున్నది.



:
తాడేపల్లి లోని ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ కార్యాలయం లో ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. పెద పూడి విజయకుమార్ కు పుష్పగుచ్ఛం అందించి రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు.
**వార్తా ప్రభ/గుంటూరు**

# ఎంపీ ఈటల రాజేందర్ ని కలిసిన కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



**మల్కాజిగిరి నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి):** వినాయకనగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ని కలిసి సిసి కెమెరాలు, హిందూ స్మశానవాటికను వైకుంఠ ధామంగా అభివృద్ధి చేయడం వంటి అభివృద్ధి పనులకు ఎంపి స్థానిక అభివృద్ధి నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించారు. వాజ్‌పేయి నగర్‌లో రైల్వే గేట్ వద్ద వంతెన నిర్మాణము కొరకు ఎంపీ ప్రయత్నంతో మొత్తం వ్యయం కేంద్ర ప్రభుత్వం పెట్టుటకు ముందుకు వచ్చినందువల్ల, త్వరలో పని మొదలుపెట్టాలని కోరడం జరిగింది. ప్రతి 10 నిమిషాలకు గేట్‌లు మూసివేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జిహెచ్ఎంసి, వాటర్‌వర్క్స్, విద్యుత్ శాఖల నుండి బడ్జెట్ ఆంక్షలలో జోక్యం చేసుకోవాలని ఆమె పునరుద్ఘాటించారు. వినాయకనగర్ డివిజన్ పరిధిలోని బందరును అభివృద్ధి చేయాలని ఆమె కోరారు. ఈటల సీ ఎస్ ఆర్ నిధులను రోపింగ్ చేయడం ద్వారా పేర్కొన్న వారందరినీ పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

# రాజీవ్ గాంధీ నగర్ లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యటన



**మల్కాజిగిరి :నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ లో జరుగుతున్న సి.సి.రోడ్డు, డ్రైనేజీ పనులను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలోమాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, మేకల రాము యాదవ్, ప్రదీప్, ఇంతియాజ్, నాని,యాదగిరి, యాకూబ్ రెడ్డి, జ్ఞానేశ్వర్, వాసు, నాగయ్య సులోచన, పద్మ, మల్లిక తదితరులున్నారు

# పశువుల్లో గర్భకోశవ్యాధులకు తగు చికిత్సలు అవసరం



**ఉంగుటూరు : నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి)** పశువుల్లో గర్భకోశ వ్యాధుల నివారణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కే. శ్రీనివాస్ సూచించారు రాష్ట్రీయ గోకుల్ మిషన్, జాతీయ కృత్రిమ గర్భధారణ కార్యక్రమంలో భాగంగా ఉంగుటూరు మండలం నారయ్య అప్పారావుపేట గ్రామంలో బుధవారం పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన శ్రీనివాస్ మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను అశ్రద్ధ చేస్తే గర్భధారణ ఆలస్యం అవుతుందని తద్వారా రైతులకు నష్టం వాటిల్లుతుందన్నారు. ఎప్పటికప్పుడు వైద్యుల తో పరీక్షలు చేయించుకొని తగు మందులు వాడటం ద్వారా పశువుల్లో గర్భకోశ వ్యాధులను నివారించవచ్చన్నారు. మేత తో పాటు మినరల్ మిక్సర్ ను క్రమం తప్పకుండా ఇవ్వాలన్నారు. పాడి పశువుల్లో కాల్షియం లోపం రాకుండా ఎండు గడ్డిని మేప తో పాటు క్రమం తప్పకుండా మినరల్ మిక్సర్ ను వాడాలని సూచించారు. ఈ సందర్భంగా 80 పశువులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అల్లాపురం ఏడి డాక్టర్ ఎం.బాలకృష్ణ ఆత్కూరు పశు వైద్యులు ఎన్. నాగార్జున, రెడ్డమ్మ, సుధీర్,మల్లిబాబు, హరిత, స్వర్ణలత తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# గంభీర్ పూర్ కు గతంలో మాదిరిగా బస్సులను పున ప్రారంభించాలి...

## గంభీర్పూర్ గ్రామస్తులు డీఎం కు వినతి పత్రం

**కోరుట్ల నవంబర్ 20 (వార్తాప్రభ ప్రతినిధి):** కోరుట్ల నుండి గంభీర్పూర్ గ్రామానికి గతంలో రెండు బస్సులు నడిచేవి కానీ, ప్రస్తుతం ఆ సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులు, విద్యార్థులు ,మహిళలు, చిన్నపిల్లలు వృద్ధులు చాలా ఇబ్బందులు పడుతున్నారనీ కావున ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కోరుట్ల నుండి గంభీర్పూర్ కు గతంలో నడిచిన విధంగా రెండు బస్సులను అదే టైమ్ కు అదేవిధంగా ప్రారంభించాలని కోరుతూ బుధవారం కోరుట్ల డిపో మేనేజర్ (డిఎం) కు వినతి పత్రం సమర్పించినట్లు బీజేపీ నాయకులు దాసరి జలంధర్, మహేష్ లు తెలిపారు.



మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని క్యాంపు కార్యాలయంలో కలిసి బాపట్ల పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి గురించి చేపడుతున్న పనులు,వాటికి సంబంధించిన ప్రాజెక్ట్ రిపోర్టను ముఖ్యమంత్రికి వివరిస్తున్న బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్-**వార్త ప్రభ, అమరావతి**

# కిశోరి వికాసం.. బాలిక బంగారు భవిష్యత్తుకు పునాది

- సాధికారత దిశగా ఆమె వేసే అడుగుకు సమష్టి కృషితో చేయూతనిద్దాం.
- బాలికా సంఘాల ఏర్పాటు, సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ.
- జిల్లాస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కార్యక్రమాల నిర్వహణ.
- జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా





**విజయవాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కిశోరి వికాసం-2 కార్యక్రమం బాలికల బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తుందని.. ఉజ్వలమైన, ఆరోగ్యకరమైన, సాధికారత దిశగా ఆమె వేసే అడుగుకు సమష్టి కృషితో చేయూతనిద్దామని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా అన్నారు. బుధవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కిశోరి వికాసం-2 కార్యక్రమాన్ని ప్రారంభించడంతో పాటు క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కిశోరి వికాసం పోస్టర్లను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ కిశోరి వికాసం పునఃప్రారంభం రాష్ట్రంలోని ప్రతి బాలిక భవిష్యత్తును మెరుగుపరచడానికి ఓ మంచి అవకాశమని పేర్కొన్నారు. ప్రతి బాలిక తన పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోగలిగేలా.. సమగ్రాభివృద్ధిని సొంతం చేసుకునేలా ఈ కార్యక్రమం ద్వారా చేయూతనివ్వనున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీవోల సమన్వయంతో కార్యక్రమం పునఃప్రారంభమైందని.. 11-18 ఏళ్ల బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలంబను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యమని పేర్కొన్నారు. ఇందుకు ప్రతి గ్రామంలో బాలికల సంఘాలను ఏర్పాటుచేసి.. అవగాహన కల్పించడంతో పాటు, సమస్యల పరిష్కారానికి కృషిచేయనున్నట్లు తెలిపారు. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించుకునేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బాలికల్లో ధైర్యాన్ని పెంపొందించే ఆత్మరక్షణ శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం, డిజిటల్ భద్రత, సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ వేదికలపై జాగ్రత్తగా ఉండేలా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు సజావుగా జరిగేలా, మంచి ఫలితాలు వచ్చేలా కృషిచేయాలని ఇన్‌ఛార్జ్ కలెక్టర్ నిధి మీనా సూచించారు.

**సరైన విజ్ఞానం అందించాలి: డీఎల్ఎస్ఏ సెక్రటరీ రామకృష్ణ..** జిల్లా న్యాయ సేవల అథారిటీ (డీఎల్ఎస్ఏ) సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ కిశోరి బాలికలకు సరైన విజ్ఞానం అందించి.. జీవితంలో అన్ని విధాలా ఎదిగేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మానవ అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు.. ప్రపంచానికి సవాళ్లుగా నిలుస్తున్నాయని.. వీటిని అరికట్టేందుకు సరైన అవగాహనతో సమష్టి కృషి అవసరమన్నారు. బాలికలు అన్ని విధాలా ఎదగడానికి ఉన్న అడ్డంకులను తొలగించడంలో పటిష్ఠ భాగస్వామ్యం ఉండాలన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం-2006, బాలల లైంగిక దాడి నుంచి రక్షణ చట్టం (పోక్సో) -2012 తదితరాలపై అవగాహన కల్పించారు. డ్రాప్ అవుట్స్ తిరిగి చదువుకునేలా ప్రోత్సహించడం, నైపుణ్యాభివృద్ధి, వృత్తి విద్య, ఉపాధి అవకాశాలు పెంచడం, రక్తహీనతను నివారించడం, బాల్య వివాహాలను అడ్డుకోవడం, యోగా, శారీరక వ్యాయామాన్ని ప్రోత్సహించడం తదితరాలపై జిల్లా మహిళా, శిశు అభివృద్ధి అధికారి జి.ఉమాదేవి వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, ఇంటర్మీడియెట్ విద్య అధికారి సి.శివ సత్యనారాయణరెడ్డి, మార్పు ట్రస్ట్ ఆర్.సూయజ్, స్కిల్ డెవలప్‌మెంట్ జెడ్‌డీఎం సుమలత, యోగా ట్రైనర్ శిరీష, డిప్యూటీ డీఎంహెచ్‌వో డా. ఇందుమతి తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులను పరిరక్షించాలి..

- యం.ఇ.ఒ. జీ.వి.సూర్యనారాయణ..



**పోడూరు,నవంబర్ 20 (వార్తాప్రభ) :** బాలల హక్కులను పరిరక్షించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములవ్వాలని మండల విద్యాశాఖాధికారి జీ.వి.సూర్యనారాయణ అన్నారు. మండలంలో జరుగుచున్న స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల నిర్వహణలో భాగంగా బుధవారం గుమ్మలూరు స్కూల్ కాంప్లెక్స్ ని పోడూరు మండల విద్యాశాఖాధికారి- 2 సందర్శించారు. ప్రపంచ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల చింతలగరువు ప్రధానోపాధ్యాయుడు మరియు కాంప్లెక్స్ సెక్రటరి కొల్లాబత్తుల సూర్య కుమార్ బాలల హక్కుల పరి రక్షణలో భాగంగా బాలలు ఎదుర్కుంటున్న సమస్యలు, పరిష్కారాలపై పేపరు క్లిప్పింగ్ లతో రూపొందించిన ఆల్బమ్ "బాల్యం పయనమెటు" ను యం. ఇ. ఓ.- 2 జీ.వీ.సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులకు భంగంకలిగించుట నేరమని, బాలల హక్కులను కాపాడుటలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు.ఈ సందర్భంగా సూర్య కుమార్ చేస్తున్న వినూత్న కార్యక్రమాలను యం.ఇ.ఓ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో గుమ్మలూరు స్కూల్ ప్రధానోపాధ్యాయిని మరియు కాంప్లెక్స్ చైర్మన్ కే. బేబీ విజయలక్ష్మి ప్రైమరీ స్కూల్ హెచ్. ఎమ్. కొమ్మోజు మధుసూదన్ రావు ఉపాధ్యాయుడు ఎం.వి.రాజశేఖర్, సి. ఆర్. పి. ఎం. శాంత కుమారి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పాల సేకరణ ధర పెంచిన కృష్ణా మిల్క్ యూనియన్

- హర్షం వ్యక్తంచేసిన మైలవరం క్లస్టర్ లోని సంఘాల అధ్యక్షులు, మైలవరం క్లస్టర్ మేనేజర్ కె.వెంకటేశ్వరరావు

**జి.కొండూరు ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** రైతు పక్షపాతిగా పేరొందిన కృష్ణా మిల్క్ యూనియన్ పాడి రైతులకు బాసటగా నిలిచేందుకు దేశంలో ఎక్కడా లేని విధంగా 1 డిసెంబర్ 2024 నుంచి పాల సేకరణ ధర లీటరుకు రూ.2 శాతం పెంచుటకు కృష్ణా మిల్క్ యూనియన్(విజయ డెయిరీ) చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలకవర్గ సభ్యులు తీసుకున్న నిర్ణయం పట్ల మైలవరం క్లస్టర్ పరిధిలోని పాల సహకార సంఘాల అధ్యక్షులు, మైలవరం క్లస్టర్ మేనేజర్ కె.వెంకటేశ్వర రావు హర్షంవ్యక్తం చేశారు.మండలంలో ని కోడూరు గ్రామంలో పాల సహకార సంఘం అధ్యక్షులు గుడిపూడి సాంబశి వరావు అధ్యక్షతన గణపవరం బి ఎం సి (బల్క్ మిల్క్ కూలర్)పరిధిలోని వివిధ గ్రామాల పాల సహకార సంఘాల అధ్యక్షులకు బుధవారం కోడూరు గ్రామంలో అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడు తూ పెరిగిన పాల సేకరణ ధర తో 10 శాతం వెన్న కలిగిన గేదె పాల సేకరణ ధర లీటరు కి రూ. 2 పెంచగా, ఆవుపాలు రూ.1.50 పెంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం 10 శాతం వెన్న ఇచ్చే పాలకు రూ.80 ఇస్తుండగా, పెంచిన ధర వల్ల ఇక నుంచి రూ.82 లు వస్తాయని వారు ఆనందం వ్యక్తంచేశారు.పాడి రైతు సంక్షేమం,పశు సంక్షేమం క్రింద కోట్ల రూపాయలు ఖర్చు చేయడం, క్షీర బందు కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశు పోషణలో మెళుకువలు,మేలైన యాజమాన్య పద్ధతులు గూర్చి పాడి రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు.గత అగష్టు నెలలో విజయవాడ లో వరదల వలన పాల ఫ్యాక్టరీ నీట మునిగి 70 కోట్ల రూపాయ ల పైచిలుకు నష్టం వాటిల్లినప్పటికి రైతు శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని చైర్మన్ చలసాని ఆంజనేయులు పాలక వర్గ సభ్యులు అసాధారణ నిర్ణయం తీసుకోవడాన్ని కొనియాడారు.అలాగే 2024 -25 ఆర్థిక సంవత్సర రెండో విడత బోనస్ కింద రూ.12 కోట్లు విడుదల చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైలవరం క్లస్టర్ సూపర్వైజర్ గోపి, పాడిరైతులు పాల్గొన్నారు.

# అక్రమంగా మద్యం విక్రయిస్తే చట్టపరమైన చర్యలు



**నందిగామ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** నందిగామ ఎక్సైజ్ శాఖ పరిధిలో అక్రమ మద్యం అమ్మకాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ శాఖ సిఐ. బంగార్రాజు తెలియజేశారు.బుధవారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ నందిగామ ఎక్సైజ్ పరిధిలో మద్యం అక్రమ విక్రయాలు జరుగుతున్నాయని ఇటీవల మీడియాలో కథనాలు వచ్చిన నేపథ్యంలో ఎవరైనా అటువంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నందిగామ, చందర్లపాడు, పెనుగంచిప్రోలు మండలాల పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు జరిపితే తనకు తెలియజేయాలని సిఐ కోరారు.ఇప్పటి వరకు 30 మంది మద్యం అక్రమ విక్రయ దారులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.7 గురు నిందితులను బైండోవర్ చేశామని సిఐ. బంగార్రాజు తెలియజేశారు.

# ఆచార్య పనారం సాంబశివరావు కు ఘన సన్మానం



**మచిలీపట్నం,నవంబర్ 20 (వార్తాప్రభ) :** మచిలీపట్నంలో కృష్ణాజిల్లా కేంద్ర గ్రంథాలయం, భారతీయ సాహిత్య పరిషత్ లు ప్రముఖకవి ఆచార్య. పనారం సాంబశివరావును ఘనంగా సన్మానించారు. దీనితో మొత్తం 667 అవార్డులు సాధించారు. 57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా వక్త గా ఆచార్య పనారం సాంబశివ రావును భారతీయ పరిషత్ అధ్యక్షుడు కారుమూరి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి ముదిగొండ శాస్త్రి, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, కృష్ణా విశ్వ విద్యాలయం రెక్టార్ మండవ బసవేశ్వర రావు, కృష్ణా జిల్లా విదా శాఖాధికారి పి. వి. జె. రామారావు, కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వి. రవికుమార్, కృష్ణాజిల్లా కేంద్ర గ్రంథాలయ ఉప గ్రంథ పాలకులు ఎం.వి.డి.టి. నగేష్, తదితరులు ఘనంగా సన్మానించారు. ఆచార్యపనారం ఆలపించిని "కలం కలకలం " కవితలో నేటి సామాజిక సమస్యలను తెల్పిన రీతి సభికాలను ఎంతోగానో అలరించి ఆకట్టుకొంది. అవార్డును పొందిన ఆచార్య పన్నారం ను పలువురు విద్యా, సాహితీ వేత్తలు అభినందించారు.

# నూజివీడు ఆర్ జి యు కే టీ అధికారులతో (బీఐఎస్) డిప్యూటీ డైరెక్టర్‌తో సమావేశం

- యూనివర్సిటీ మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించే విదంగా చర్యలు
- పరస్పర సహకారంతో పరిశోధనా నైపుణ్యం మరియు నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడం జరుగుతుంది



**నూజివీడు,నవంబర్ 20 (వార్తాప్రభ) :** నూజివీడు ఆర్ జి యు కే టీ అధికారులతో, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయోగశాల నాణ్యత, నిర్వహణ మెరుగుపరచడం మరియు ప్రామాణీకరణను ప్రోత్సహించడం వంటి విషయాలపైన చర్చించారు. ఈ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్.....1. ఐ ఎస్ ఓ (ISO) 17025:2017 ప్రకారం ప్రయోగశాలల నాణ్యత, వాటి నిర్వహణ, అక్రిడిటేషన్, ఖచ్చితత్వం, విశ్వసనీయత మరియు ట్రేస్‌బిలిటీ యొక్క ప్రాముఖ్యతను గురించి.... 2. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ లాబొరేటరీస్ (NABL) మరియు ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ స్టాండర్డ్స్ (FDAS) అక్రిడిటేషన్ కోసం తీసుకోవలసిన చర్యల గురించి... 3. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) లాబొరేటరీ గుర్తింపు స్కీమ్, దాని ప్రయోజనాలు మరియు జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చేయడం వంటి విషయాలు పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో ఆర్ జి యు కే టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్ మాట్లాడుతూ.... యూనివర్సిటీ మరియు పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించి, మా పరిశోధన పర్యావరణ వ్యవస్థను సుసంపన్నం చేయడానికి ఉపయోగ పడుతాయి అని అన్నారు. ఈ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్ మాట్లాడుతూ .....ఇరు సంస్థల పరస్పర సహకారంతో , పరిశోధనా నైపుణ్యం మరియు నాణ్యతా ప్రమాణాలను పెంపొందించడంలో ఉపయోగ పడుతాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ జి యు కే టీ డైరెక్టర్ ఆచార్య ఎస్. అమరేంద్ర కుమార్,బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) శాస్త్రవేత్త, డిప్యూటీ డైరెక్టర్ పైలా దేశిక్, సిఏఓ బండి ప్రసాద్, ఈఐటీపి డీన్ పి.శ్యామ్, ఏఓ డాక్టర్ బి.లక్ష్మణరావు, డీన్ అకాడమిక్ ఎన్. రత్నాకర్, అసోసియేట్ డీన్ అకాడమిక్స్ డాక్టర్ బి. జ్యోతిలాల్ నాయక్, కోఆర్డినేటర్ నీరజ, వివిధ విభాగ ఆధిపతులు పాల్గొన్నారు.

# ఎమ్ఎల్ ఏ కాగిత కృషి తో కిడ్నీ వ్యాధి గ్రస్తునికి ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు



**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం సాతులూరు గ్రామంలోని గొల్ల నాగరాజు కుమారుడు గొల్ల దినేష్ కు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు అయింది. ఇతను కిడ్నీకి సంబంధించిన వ్యాధితో బాధపడుతూ విజయవాడ స్వర ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నాడు.ముఖ్యమంత్రి సహాయక నిధి నుండి రూ.1,89,264 లు ఎల్ ఓ సి రూపంలో శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్ మంజూరు చేయించారు. సీఎంఆర్ఎఫ్ మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి పెడన నియోజకవర్గం శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు. వైద్య చికిత్స నిమిత్తం శాసన సభ్యుల ఎల్ ఓ సి మంజూరు చేయించడంతో నాగరాజు కుటుంబ సభ్యులు సాతులూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేసారు.

# మోపిదేవి దేవస్థానం సమగ్రాభివృద్ధికి కృషి - ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

## మోపిదేవి దేవస్థానంలో నూతన షాపింగ్ కాంప్లెక్స్, వసతి గదులనిర్మాణానికి శంకుస్థాపన



**మోపిదేవి/అవనిగడ్డ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా భాసిల్లుతున్న మోపిదేవి దేవస్థానంలో భక్తుల సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం ఉదయం ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, మండలి వెంకట్రామ్ తో కలిసి మోపిదేవిలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి విచ్చేసి స్వామి వారి నాగపుట్టలో పాలు పోసి పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు ఘనంగా సత్కరించి స్వామి వారి ప్రసాదం బహుకరించగా, వేద పండితులు ఆశీర్వచనం అందచేశారు. అనంతరం దేవస్థానం పార్కింగ్ ఆవరణలో దేవస్థానం నిధులు రూ.రెండు కోట్ల 75 లక్షలతో చేపట్టిన నూతన షాపింగ్ కాంప్లెక్స్, భక్తుల కోసం ఇరవై రూముల నిర్మాణ పనులను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోపిదేవి దేవస్థానం ప్రాశస్త్యం రోజు రోజుకు పెరుగుతోందన్నారు. సుప్రసిద్ధ వ్యక్తులు, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామికవేత్తలు, సినీ రంగ ప్రముఖులు, న్యాయవాదులు, రాష్ట్రస్థాయి పోలీసు అధికారులు మోపిదేవి దేవస్థానం దర్శనానికి వస్తున్నారన్నారు. ప్రతిరోజు వేలాది భక్తులు వస్తున్న నేపథ్యంలో దేవస్థానంలో సౌకర్యాల కల్పనకు శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మరింత విస్తృత అభివృద్ధి చేయాల్సిన అవసరం కూడా ఉందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా దేవస్థాన పరిపాలన జరగాల్సిన అవసరం ఉందన్నారు. భక్తులు దైవంపై ఎంత భక్తి భావనతో వస్తారో అదే భక్తి భావనతో దేవాదాయ శాఖ ఉద్యోగులు విధి నిర్వహణలో పనిచేయవలసిన ఆవశ్యకత ఉందన్నారు. మోపిదేవి దేవస్థానం పవిత్రంగా నిర్వహించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలిపారు. దేవాదాయ వ్యవస్థను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఉందని, ఈ శాఖలో సమగ్ర విచారణ ద్వారా భక్తులకు దేవస్థానాలపై నమ్మకం కలిగించవలసిన ఆవశ్యకత ఉందన్నారు. తప్పును సరిదిద్దే ప్రయత్నంలో డొంక కదిలితే ఎక్కడ మొత్తం కదులుతుందో అనే ఉద్దేశంతో చూసి చూడనట్లు వ్యవహరించడం మంచి పద్ధతి కాదన్నారు. దేవాదాయ శాఖ వ్యవస్థలో సమూల మార్పులు రావాలని సామాన్య భక్తులకు సైతం సకల సౌకర్యాలు కల్పించాలని కోరారు. మోపిదేవి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమంలో అన్న ప్రసాదం అత్యంత రుచికరంగా ఆరోగ్యవంతంగా భక్తులకు సంతృప్తికరంగా ఉండాలని సూచించారు. మోపిదేవి లడ్డు ప్రసాదం ప్రఖ్యాతి మరింత పెరిగేలా లడ్డు రుచి , నాణ్యత మరింత పెంచాలని సూచించారు. ఇటీవల దేవస్థానం డిప్యూటీ కమిషనరుగా బాధ్యతలు చేపట్టిన శ్రీరామ వరప్రసాద్ దేవస్థానాన్ని సక్రమ పద్ధతిలో నిర్వహిస్తారనే విశ్వాసం ఉందన్నారు. దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం దేవస్థానంలో విస్తృత అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో దేవస్థాన వేద పండితులు నౌడూరి విశ్వనాథ సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రధాన అర్చకులు బుద్ధు పవన్ కుమార్ శర్మ, ఉద్యోగులు, సిబ్బంది, పలువురు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనంతోనే ఉన్నత శిఖరాలు:డిడి నాగార్జున



**కాకినాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) :** పాఠ్య పుస్తకాల పరిధి దాటి గ్రంథాలయ పుస్తకాలు చదివిన విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని కాకినాడ జిల్లా సమాచార, పౌరసంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున అన్నారు.57 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా కాకినాడ గాంధీ నగర్ శాఖా గ్రంథాలయంలో జరిగిన ముగింపు సభకు ఆయన అధ్యక్షత వహించారు. సభలో వక్తలుగా బాల మందిరం అధ్యక్షులు అంగర గోపాలకృష్ణ సంస్కృత భాషా ఉపాధ్యాయులు ఎస్.రాజు,గ్రంథాలయ అధికారి ములంపాక శ్రీనివాసరావు పాల్గొని గ్రంథాలయ ఉద్యమ నాయకుల త్యాగాలు, పుస్తక పఠనం ఆవశ్యకత, గ్రంథాలయాల సేవలు గురించి ప్రసంగించారు.వారోత్సవాలలో వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వం, పుస్తక పఠనం వంటి అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన విజేతలకు డి.నాగార్జున బహుమతులు అందజేశారు.ముగింపు సభకు గ్రంథాలయ అధికారి శ్రీ ములంపాక శ్రీనివాసరావు వందన సమర్పణ గావించారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి






**మైలవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కృష్ణ యూనివర్సిటీ అంతర్ కళాశాల ఫెన్సింగ్ పోటీలలో స్థానిక డా.లకిరెడ్డి హనిమి రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ బిఏ విద్యార్థి సీతయ్య బంగారు పతకాన్ని కైవసం చేసుకొని జమ్మూ అండ్ కాశ్మీర్లో జరిగే జాతీయ ఫెన్సింగ్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని కళాశాల పిడి మేజర్ స్వామి బుధవారం తెలియజే శారు.భారతదేశంలోని యూనివర్సిటీల మధ్య జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు సీతయ్య ఎంపికయ్యాడని తెలిపారు.మారుమూ ల ప్రాంతమైన మైలవరం ప్రభుత్వ కళాశాల నుంచి ఫెన్సింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన విద్యార్థి సీతయ్యను కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు. కళాశాలలో విద్యతోపాటు క్రీడలకు కూడా మంచి అవకాశాలు ఉన్నాయని కళాశాల సిపిటిసి మెంబర్స్ తెలియజే శారు.

# శ్రీ వాసవీ క్షేత్రంలో భక్తి శ్రద్ధలతో కోటి దీపోత్సవం



**పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) :** పవిత్ర కార్తీక మాసన్ని పురస్కరించుకొని శివుని జన్మ నక్షత్రం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్థానిక శ్రీ వాసవి క్షేత్రంలోని అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి ఆలయ ప్రాంగణమునందు శ్రీ అన్నపూర్ణ సమేత కాశి విశ్వేశ్వర స్వామి స్వామివారి ఆలయం ముందు కోటి దీపోత్సవం పూజా కార్యక్రమాన్ని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న మంజులత,జవాజి ధర్మారావు మాధవి,వంకదారు గుప్తా లక్ష్మి,కొల్లిపర సుధాకర్ లావణ్య,బోదినపల్లి శ్యాంప్రసాద్ నాగలక్ష్మి,తమ్మన రాజశేఖర్ విజయలక్ష్మి,గోకవరపు సుబ్రహ్మణ్యం కుమారి,ఆలపాటి ఆనంద విఠల్ ధనలక్ష్మి,చిత్రాల రాజేశ్వరరావు భవాని, భవిరిశెట్టి సాయికృష్ణ దుర్గభవాని దంపతులిచే శ్రీ వాసవి క్షేత్రం ఆలయ ప్రధాన అర్చకులు స్వర్ణ సాయిబాబు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్న పర్యవేక్షణలో కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమానికి పెడన పట్టణ పరిసర ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామివారిని దర్శించుకుని మంత్రపుష్ప తీర్థ ప్రసాదములు స్వీకరించారు.

# హుండీల ఆదాయం 3 లక్షల 60 వేలు



**ఆగిరిపల్లి, నవంబర్ 20 (వార్తాప్రభ) :** హుండీ కానుకల ఆదాయం మూడు లక్షల అరవై వేల ఎనిమిది వందల ముప్పై రూపాయలని శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి వార్ల ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. బుధవారం శ్రీ శోభనాచలుని ఆలయంలో దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో భక్తులు, అర్చక స్వాములు హుండీల కానుకలను లెక్కించారు. లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ఏడు నెలలకు గాను 2,60,830. రూపాయలు, బస్టాండ్ సెంటర్లోని శివాలయంలోని హుండీ సంవత్సరమునకు గాను 99,800 రూపాయలు వచ్చాయన్నారు. మొత్తం కలిపి 3,60,630 రూపాయల కానుకలు వచ్చాయన్నారు.ఈ లెక్కింపు లో భక్తులు, ఆలయ అర్చక స్వాములు పాల్గొన్నారు.

# 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు



**హనుమాన్ జంక్షన్,నవంబర్ 20 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న వారోత్సవాలు వివిధ అంశాల్లో నైపుణ్యత చాటుకున్న 56 మంది విద్యార్థులులకు గ్రామ సర్పంచ్ పిల్లఅనిత ముఖ్య అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పిల్ల అనిత, డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు గుండపనేని ఉమా వరప్రసాద్, అభివృద్ధి కమిటీ సభ్యులు కోడేబోయినబాబి, ఉప సర్పంచ్ లంక అజయ్, డెవలప్మెంట్ కమిటీ మెంబర్ మందాది రవీంద్ర, గ్రంథాలయ అధికారి స్వర్ణలత, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం ఉషారాణి, వివిధ స్కూల్ అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, గ్రామస్తులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యం

● గుడివాడ రూరల్ మండలంలో ఫిల్టర్ బెడ్లు పరిశీలించిన క్వాలిటీ కంట్రోల్ అధికారులు..



గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షిత తాగునీరు అందించటానికి కృషి చేస్తున్నట్లు ఆర్ డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ డీఈ బి.వి.ఎల్.నరసింహారావు అన్నారు. క్వాలిటీ కంట్రోల్ అధికారుల బృందం గుడివాడ మండలం లోని గుంటాకోడూరు, గొల్వేపల్లి, చౌటపల్లి, మోటూరు, దొండపాడు తదితర గ్రామాల్లో ఫిల్టర్ బెడ్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిల్టర్ బెడ్ల పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఫిల్టర్ బెడ్లు సక్రమంగా చేయటం వల్ల ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించటానికి వీలు ఏర్పడుతుందన్నారు. పంచాయతీ గుంటాకోడూరు లో ఫిల్టర్ బెడ్లను పరిశీలిస్తున్న ఆర్ కార్యదర్శులు, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది పర్యవేక్షణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ ఏఈ నాగేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ క్వాలిటీ కంట్రోల్ డీఈ నరసింహారావు బ్ల్యూఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ నేత అంగడాల వీర్రాజు, సర్పంచ్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా "ఉక్కు కటారి" 24వ వర్ధంతి..



గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : సీనియర్ రాజకీయవేత్త, తుదిశ్వాస విడిచేంతవరకు బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచి జమీందారి వ్యవస్థపై పోరాటం చేసిన కీ॥ శే॥ కటారి సత్యనారాయణరావు (ఉక్కు కటారి) మన మనస్సుల్లో చిరస్మరణీయులనీ పలువురు నేతలు పేర్కొన్నారు. బుధవారం ఉక్కు కటారి 24వ వర్ధంతిని పురస్కరించుకుని రాష్ట్ర బి.సి. నాయకులు కటారి రామ్‌కుమార్ ఆధ్వర్యాన స్థానిక మార్కెట్ సెంటర్లో ఉన్న సత్యనారాయణరావు విగ్రహానికి పూలమాలలో నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మల్లిపూడి శ్రీనివాసచక్రవర్తి, శ్రీకృష్ణ యాదవ సేవాసంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్, స్టేడియం మాజీ కార్యవర్గ సభ్యులు కిలారపు రంగప్రసాద్, రాష్ట్ర బిసి నాయకులు, సాంఘిక సంక్షేమ శాఖ విశ్రాంత అధికారి కొలుసు లాలా లజపతిరాయ్, జేసీస్ పూర్వాధ్యక్షులు పల్లపోతు రమేష్, బిసి సంఘాల నాయకులు లోయ శివయ్య, జాజుల తాతారావు, నెరుసు సుభాష్ చంద్రబోసు, మాగంటి ప్రసాద్, వీరాంజనేయ స్వామి మాజీ కమిటీ సభ్యులు, కంతేటి హరిబాబు, వెంకటరమణ, సోమా కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# పురపాలికల్లో పారిశుద్ధ్య నిర్వహణ తప్పనిసరి - ఆర్డీ నాగ నరసింహారావు



గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : జిల్లాలోని అన్ని పురపాలక సంఘాల్లో పారిశుద్ధ్య చర్యలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని రాజమహేంద్రవరం ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, అప్పిలేట్ కమిషనర్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో జిల్లాలోని పురపాలక సంఘాల కమిషనర్లకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాల్లో పారిశుద్ధ్య అమలుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆస్తి, నీటి పన్నులు, పురపాలక సంఘ అద్దెలు, డీ అండ్ ఓ ట్రేడ్ లైసెన్సుల బకాయిలు సకాలంలో వసూలు చేయాలన్నారు. తడి, పొడి చెత్త నిర్వహణ, ఎరువు తయారీ, ఇంటింటికీ కుళాయిలు, వీధి లైట్లు, 15వ ఆర్థిక సంఘ నిధులు తదితర పథకాలపై సమీక్షించారు. కమిషనర్లు బి. శ్రీనివాస రావు, బాపిరాజు, గోపాలరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదుకు విశేష స్పందన..

● దేశవ్యాప్తంగా 11 కోట్ల పైగా.. రాష్ట్రంలో 60 వేల పైచిలుకు నమోదు..



గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : బుధవారం భారతీయ జనతా పార్టీ (బిజేపి) గుడివాడ అధ్యక్షులు ఎర్రపోతు అర్జున్ ఆధ్వర్యంలో స్థానిక బంటుమిల్లి రోడ్డు మార్కెట్ సెంటర్ దగ్గర బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని భారతీయ జనతా పార్టీలో తమ సభ్యత్వాన్ని నమోదు చేయించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ప్రధాని మోడీ గారి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం భారతదేశంలో తీసుకొస్తున్న సంస్కరణలకు మరియు పేద ప్రజల యొక్క అభివృద్ధి కోసం ఆయన ఏర్పాటు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకి ఆకర్షితులై పెద్ద ఎత్తున ప్రజలు పార్టీలో తమ సభ్యత్వాన్ని నమోదు చేయించుకుంటున్నారన్నారు. ఈ సభ్యత్వం ద్వారా మునుముందు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్నీ కూడా వారికి వాళ్ల ఫోన్ ద్వారా వాళ్లకి తెలియపరచడం జరుగుతుందని.. కావున ఈ అవకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకుని బిజెపి సభ్యత్వం తీసుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పట్టణ ఉపాధ్యక్షులు అశోక్ కుమార్ షా, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లపోతు మురళీ, నందివాడ మండల అధ్యక్షులు వాసుపల్లి రాంప్రసాద్, ప్రధాన కార్యదర్శి సంగటి త్రినాథ్, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు మాకాని జనార్ధన్, యువ మోర్చా గుడివాడ పట్టణ అధ్యక్షులు పరుచూరి మురళీ, బిజెపి నాయకులు సానా వాసు, కోరాళ్ళ శ్యామ్ సుందర్, సిహెచ్ కొండలరావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# మానవతా సభ్యులచే అన్నదాన కార్యక్రమం..



గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : అతి చిన్న వయస్సు లో చందన డినీల్ వెంకటకుమార్ యాక్సిడెంట్‌లో చనిపోవడం బాధకరమని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం మానవతా సభ్యుడు చందన శ్రీనివాసరావు కుమారుడు డినీల్ వెంకట కుమార్ దశదిన కర్మ సందర్భంగా స్థానిక ఏజీకే సమీపం లోని అన్న క్యాంటీన్ నందు అన్నదానం ఏర్పాటు చేశారు. తొలుత టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ళ బుల్లయ్య తో కలిసి మాజీ ఎమ్మెల్యే రావి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చందన శ్రీనువాస్ మనుసేవ సంస్థ ద్వారా అనేక సేవ కార్యక్రమాలను నిర్వహించడం జరిగేదన్నారు. నేడు అయన కుమారుడు చందన డినీల్ పెళ్ళి అయిన 28 రోజులకు యాక్సిడెంట్‌లో మృతి చెందడం జరిగిందన్నారు. ఇలాంటి సంఘటనలు జరగడం వల్ల కుటంబం ఎంతో మనోవ్యదకు గురి అవుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెరుకూరి జగన్ మోహనరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాస రావు, టిడిపి నాయకులు కె. తులసీబాబు లు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షులు దండమూడి జయలక్ష్మి, గుడివాడ మానవతాశాఖ అధ్యక్షులు అన్నపురెడ్డి గోపిరెడ్డి మరియు కార్యదర్శి నందమూరి పద్మజ తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి ఆరోపణలపై విచారణ



విస్సన్నపేట,నవంబర్ 20 (వార్తాప్రభ) : స్థానిక మండలంలో వెలుగు శాఖకు సంబంధించి అవినీతి ఆరోపణలపై పుట్రెల గ్రామంలో ఉన్నత అధికారులు దర్యాప్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వన్ బి పావనజ్యోతి, డిపిఎం ఫైనాన్స్ శోభన్ బాబు శ్రీనిధి ఏజీఎం మునిరత్నం ఏపీ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. లంచం ఇచ్చిన తీసుకున్న నేరమేనని అలవాటు చేయటం అది పెద్ద నేరమని అధికారులు చెప్పినట్లుగా విశ్వసనీయ వర్గాల సమాచారం అందుతుంది.

# గ్రంథాలయం నూతన భవన నిర్మాణానికి కృషిచేద్దాం..

● ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్ కమిటీ మెంబర్ తులసిబాబు ● దేశభక్తి గేయాల ప్రధమ విజేత రేఖ అనన్య.. ● ఎన్‌వి రామకృష్ణారావు స్మృత్యర్థం బహుమతులు అందజేత..








గుడివాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : షా గులాబ్ చంద్ ప్రధమ శ్రేణిశాఖా గ్రంథాలయం నూతన భవన నిర్మాణ విషయాన్ని శాసనసభ్యులు వెనిగండ్ల రాము దృష్టికి తీసుకువెళ్తానని గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం అభివృద్ధి కమిటీ సభ్యులు కామేపల్లి తులసిబాబు పేర్కొన్నారు. బుధవారం గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాధన్ వంటి ప్రముఖులు ఎందరో తమ జీవితాలను ధారపోశారన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా హాజరైన ఎంఇవో బాలాజీ, మరో అతిధి ఎన్‌వి రామాంజనేయులు గ్రంథాలయాల విశిష్టతను తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయం లో నిర్వహించిన పోటీల విజేతలకు రోటరీ సీనియర్ నాయకులు, ఎల్ఐసి మాజీ డెవలప్మెంట్ ఆఫీసర్ నిమ్మగడ్డ వెంకట రామకృష్ణారావు స్మృత్యర్థం ఆయన కుమారుడు ఎన్‌వి రామాంజనేయులు దాతృత్వంతో రమారమీ 100మంది విజేతలకు బహుమతులు అందజేశారు. తెలుగుభాషా వికాస సమితి సమన్వయకర్త డిఆర్బీ ప్రసాద్ నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది, కెడిసిసి బ్యాంక్ ఎడివో లక్ష్మీ, గ్రంథాలయాధికారి బీరం వెంకటరమణ, సాహితీవేత్త చోడవరపు రూప, చైతన్యభారతి విద్యానికేతన్ ప్రిన్సిపాల్ పివివి భానుశంకరరావు, గ్రంథాలయ సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, పట్టణానికి చెందిన వివిధ రంగాల ప్రముఖులు చేతుల మీదుగా చిన్నారులకు బహుమతులు అందజేశారు.

**రాజేంద్రనగర్ గ్రంధాలయం నందు.. :** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు సభను బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీ మజ్జి శ్రీనివాసరావు గారు, జనసేన గుడివాడ పట్టణ అధ్యక్షులు.. శ్రీ తుమ్మల సుబ్బారావు గారు, ఐదో వార్డ్ టిడిపి ఇన్చార్జ్ పొట్లూరు శ్రీ వెంకటేశ్వర రావు గారు, శ్రీ జి వినోద్ కుమార్ (జనసేన)ల చేతుల మీదుగా వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రంథాలయ పాఠకులు, గ్రంథాలయ నిర్వాహకురాలు శ్రీమతి పి శాంతి, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**చౌటుపల్లి గ్రంధాలయం లో.. :** బుధవారం మండల పరిధిలోని చౌటుపల్లి శాఖ గ్రంథాలయం నందు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములు ముగింపు రోజు సభ లో ప్రత్యేక అతిధి ఎం.ఈ.ఓ ఇందుపల్లి విజయ్ కుమార్, సర్పంచ్ వి రమ్య, అట్లూరి రమాదేవి, అట్లూరి విశ్వంబరం, అట్లూరి గాంధీ మరియు పాఠశాల విద్యార్థులతో పాటు గ్రంథాలయం నిర్వాహకులు జీ రత్న చంద్ర, స్వీపర్ సీతమ్మ లు పాల్గొన్నారు. ఈరోజు కార్యక్రమాల్లో భాగంగా వ్యాసరచన, చిత్రలేఖనం, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, రంగవల్లి పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం విజయవంతంగా నిర్వహించారు.

# విద్యుత్ స్మార్ట్ మీటర్లు తొలగించాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ.



చల్లపల్లి/అవనిగడ్డ,నవంబర్ 20 (వార్తాప్రభ) : విద్యుత్ సర్వీసులకు ఏర్పాటు చేస్తున్న అదాని స్మార్ట్ మీటర్లను వెంటనే తొలగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ డిమాండ్ చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా బుధవారం చల్లపల్లి లోని విద్యుత్ శాఖ కార్యాలయం ముందు రైతులతో కలిసి కొద్దిసేపు ధర్నా చేశారు. ఈ మేరకు విద్యుత్ శాఖ ఏఈ నాగమల్లేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం సురేంద్రనాథ్ బెనర్జీ మాట్లాడుతూ గత కూ రోజుల నుండి వినియోగ దారుల అనుమతి లేకుండా వ్యాపార సంస్థలకు అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, తర్వాత గృహాలకు, వ్యవసాయానికి సైతం మీటర్లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. తక్షణమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రక్రియ నిలిపివేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్ బాబు, రైతు సంఘం నాయకులు చంద్ర సుబ్బారావు,కొర్రపాటి ముఖర్జీ, గోగినేని రత్తయ్య, మల్లు పెద్ది బోసు, సిపిఐ నాయకులు అల్లూరి బాబురావు, డొక్కు శ్రీనివాసరావు, కొల్లూరి శ్రీధర్ నక్క శ్రీను, నాగమల్లి, సిద్ధ బత్తుల వాసు, పెన్మచ్చ రాజారత్నం, పట్నాల రాజా, కే రవి తదితరులు పాల్గొన్నారు.

# నిధుల కోసం సీఎం కు కాగిత ప్రత్యేక అభ్యర్థన



పెడన,నవంబర్ 20 (వార్తాప్రభ) : పెడన నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం నాడు ముఖ్యమంత్రికి ప్రత్యేక విజ్ఞప్తి చేసారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలిసి నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరారు. కాగిత విజ్ఞప్తికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.



కూటమి ప్రభుత్వం చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని రైతులకు సాగుసాయం అందించాలని,రబీలో బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించాలని,కౌలురైతులకు సమగ్రమైన చట్టం తేవాలని, సాగునీటి ప్రాజెక్టులకు నిధు లు కేటాయించి నిర్మాణం చేపట్టాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సంఘం ప్రతినిధి బృందం బుధవారం విజయవాడలోని ఎన్టీఆర్ జిల్లా రెవిన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు.
-మైలవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) :

# జనవరి 5న విజయవాడలో హైందవ శంఖారావం

● కరపత్రాలను ఆవిష్కరించిన విశ్వహిందూ పరిషత్



విజయవాడ,నవంబర్ 20 (వార్తాప్రభ) : మంటాడ మండలం రెడ్డిపాలెంలో శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి గుడి దగ్గర కోటి దీపోత్సవం కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ కృష్ణా జిల్లా ప్రభారి పల్నాటి వెంకటస్వామి నాయుడు కృష్ణాజిల్లా అధ్యక్షులు డా.బూరగడ్డ శ్రీనాథ్ పాల్గొన్నారు. అనంతరం 2025 జనవరి 5 న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభ గురించి కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ఉపాధ్యక్షులు కార్యదర్శులు సహకార్యదర్శులు ప్రఖండ అధ్యక్షులు ఖండ అధ్యక్షులు వివిధ బాధ్యతలలో ఉన్న ఉన్న వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఉయ్యూరు ప్రఖండ సభ్యులకు ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు బిజెపి నాయకులకు ధన్యవాదములు తెలియజేసారు. హైందవ శంఖారావం సభ విజయవంతం చేయుటకు మంటాడ రెడ్డిపాలెం నుంచి విజయ శంఖారావం పూరించి అందరిని సభకి రావాలని కోరారు.

# ఆటో స్టాండ్ల ను ఆకస్మికంగా సందర్శించిన ఎస్ ఐ భువనగిరి రాజు



కంచికచర్ల,నవంబర్ 20 (వార్తాప్రభ) : బుధవారం కంచికచర్ల టౌన్ లోని పలు ఆటో స్టాండ్లను కంచికచర్ల ఎస్సై బోనగిరి రాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ బోనగిరి రాజు ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ ఆటో నడిపే డ్రైవర్లు అందరూ డ్రైవర్ యూనిఫాం ధరించాలి. ఆటో డ్రైవర్లు అందరూ రూల్స్ ను పాటించి, సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలగకుండా సహకరించాలని ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ, రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని మద్యం సేవించి ఆటోలను నడపడం, నిర్లక్ష్యంగా రోడ్లపై ఇష్టానుసారంగా ఆటోలను నిలిపివేసి, ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి గురించి తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని డ్రైవర్ సీటు వెనక భాగంలో డ్రైవర్ పేరు, ఫోన్ నెంబరును ప్రయాణికులకు కనిపించే విధంగా కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# 4 నుండి 8 నెలల పెయ్య దూడలకు బ్రూసెల్లా టీకాల కార్యక్రమం



హనుమాన్ జంక్షన్,నవంబర్ 20 (వార్తాప్రభ) : తేది: 20/11/2024 నుండి 19/12/2024 వరకు వరుసగా నెలరోజులపాటుగా రాష్ట్ర వ్యాప్తముగా "బ్రూసెల్లోసిస్ వ్యాధి" నివారణకు "4 నుండి 8" నెలలు వయస్సు మధ్యలో ఉన్నటువంటి పెయ్య దూడలకు బ్రూసెల్లా టీకాలు కార్యక్రమం చేపట్టడమైనది. వెటర్నరీ డిస్పెన్సరీ, అంపాపురం పరిధిలో ఉన్నటువంటి బండారుగూడెం గ్రామములో ఈయొక్క కార్యక్రమమును గౌరవనీయులు డా. సి హెచ్. శ్రావణ్ కుమార్ గారు, సహాయ సంచాలకులు, పశు సంవర్ధక శాఖ, ఏరియా వెటర్నరీ హాస్పిటల్, బాపులపాడు వారు ప్రారంభించారు, వారితో పాటుగా శ్రీమతి. సామ్రాజ్యం గారు, పశు సంవర్ధక సహాయకులు పాల్గొనడం జరిగింది. ఈ టీకాలు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో చూడి కట్టినటువంటి పశువుల ఈసుకుని (అబోర్షన్స్) పోకుండా నివారించుటకు ఉపయోగపడుతుంది. సహాయ సంచాలకులు, బాపులపాడు వారి ఆదేశానుసారము క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి పారా వెటర్నరియన్స్ సిబ్బంది అందరూ వారి పరిధిలో ఉన్నటువంటి అన్ని గ్రామములలో బ్రూసెల్లా టీకాల కార్యక్రమం చేయు చున్నారు, కావున ప్రతీ ఒక్క పాడి రైతు ఈయొక్క అవకాశాన్ని సద్వినియోగించుకోవలసిందిగా కోరడమైనది.

# ఈఎస్ఐ ఆసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు

● త్వరలో ఖాళీలను భర్తీ చేస్తాం ● కార్మిక సంఘాలకు మంత్రి సుభాష్ హామీ ●కార్మిక సంఘ నాయకులతో అధికారుల చర్చలు సఫలం



రాజమహేంద్రవరం,నవంబర్ 20 (వార్తాప్రభ) : రాజమహేంద్రవరంలో గల ఈఎస్ఐ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించామని, కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండు చేస్తూ మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు,ఇతర కార్మిక సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టిన విషయమై మంత్రి సుభాష్ స్పందించారు. కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగదీప్ గాంధీ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు,కార్మిక సంఘాల ప్రతినిధులతో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయి. మంత్రి సుభాష్ అసెంబ్లీ సమావేశాల్లో బిజీగా ఉన్నప్పటికీ కార్మికుల సమస్యలపై స్పందించి వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించినట్లు కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగదీప్ గాంధీ కార్మిక సంఘ నేతలకు తెలిపారు.రాజమండ్రి ఈఎస్ఐ ఆసుపత్రిని వంద పడకలుగా అభివృద్ధి చేసేందుకు, ఖాళీగా ఉన్న పోస్టులు తక్షణం భర్తీ చేసేందుకు మంత్రి సుభాష్ చొరవ తీసుకున్నారని, ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదన పంపారని ఆర్థిక శాఖ పరిశీలనలో ఉందన్నారు.ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు కొనుగోలు చేసేందుకు ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ ద్వారా ప్రతిపాదనలు పెట్టా మన్నారు. ఆసుపత్రి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చిస్తామని మంత్రి సుభాస్ హామీ ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం కోసం ఎం ఆర్ ఐ, సిటీ స్కాన్ వంటి ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటుకు సత్వర చర్యలు తీసుకుంటామని మంత్రి సుభాష్ హామీ ఇచ్చారని తెలియజేశారు . అలాగే ఆసుపత్రిలో భద్రత కోసం సీసీటీవీ ల ఏర్పాటు, సెక్యూరిటీ కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలో ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.కార్మిక సంక్షేమమే ప్రధమ కర్తవ్యంగా,కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందన్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామని, ఇన్ పేషెంట్లు పట్ల డాక్టర్లు, సిబ్బంది వివక్షత చూపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్రంలో ఈఎస్ఐ ఆసుపత్రులను కార్మికులు, వారి కుటుంబాలకు పూర్తి అందుబాటులో వైద్యం అందేలా మంత్రి సుభాష్ కృషి చేస్తున్నారని కార్మిక సంఘాలకు అధికారులు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు,ఇతర కార్మిక సంఘ నాయకులు స్పందిస్తూ రాజమండ్రి ఈఎస్ఐ సమస్యల పట్ల తక్షణం స్పందించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన కారణంగా ఈ నెలలో విజయవాడలో చేపట్టబోయే ఆందోళన కార్యక్రమాన్ని విరమించుకున్నామని ప్రకటించారు.సమస్యల పట్ల స్పందించిన మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్చల్లో కార్మిక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జగదీప్ గాంధీ, ఆసుపత్రి సూపరింటెండెంట్, అధికారులు,సిపిఐ నాయకులు మధు ,కార్మిక సంఘాల ప్రతినిధులు రాజు, రమణ,రామకృష్ణ పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టు, గుడివాడ
I.A. No. 394/2024
in
O.S. No. 70/2019
Between :-
బొప్పన శ్యామల ...పిటిషనర్/వాది
మరియు
బొప్పన రంగమ్మ మరియు యితరులు
... రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు : రెస్పాండెంట్ నెం. 3 :
బొప్పన మేఘనా దుర్గ,
తండ్రి : లేటు రాంబాబు,
నివాసము : పుట్టగుంట గ్రామము, నందివాడ మండలం, కృష్ణా జిల్లా.
ఇందలి పిటీషనరు I.A. No. 394/2024 నెంబరు పిటీషన్‌ను O.S. No. 70/2019 నందు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీని అనుసరించి ఫైనల్ డిక్రీ జారీ చేయవలసినదిగా దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్ 3వ రెస్పాండెంట్ హాజరు నిమిత్తం ది. 11-12-2024వ తేదీన వాయిదా కలదు.
కావున ఇందలి 3వ రెస్పాండెంటు ది. 11-12-2024వ తేదీ ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట హాజరై వారి అభ్యంతరములు తెలియ చేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానం జరుగునని ఇందుమూలముగా తెలియ చేయడమైనది.
(కోర్టు వారి ఆదేశంతో)
ఎ. పద్మనాభం
పిటీషనరు తరఫు న్యాయవాది
గుడివాడ.
20-11-2024

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188